# 1. సన్నిధి కూటస్థులకు అయ్యగారు తన సన్నిధిలో చేసిన ప్రార్థన

త్రియేక దేవుడవైన ఓ తండ్రీ! మేము నీ సన్నిధిలోనికి వచ్చియున్నాము. ఇప్పుడు ప్రార్థనలో నీతో ఏకీభవించి మేము నీ మార్గములలో నడువలేనందున అయోగ్యులము. చెత్తకంటే, బందకంటే, బాడీకంటే అయోగ్యులము తక్కువవారము.

ఎందుకంటే మేము నీ మాటల ప్రకారము నడువలేనివారము. అన్ని విషయములలో అపవిత్రులమే. శరీర విషయములో, ఆత్మీయ విషయములోను, వ్యాధిగ్రస్తులమైనను నీవు మమ్మును ఏర్పర్చుకొన్నావు అది నీ ప్రేమ. భూలోకములో అనేకమంది గొప్ప వారుండగా బైబిలు మిషనులో మమ్మును తగనివారిని ఏర్పర్చుకొన్నావు. భూలోక జ్ఞానులను, ఐశ్వర్య వంతులలో జ్ఞానులను ఏర్పర్చుకోలేదు. గొప్ప పని చేయుటకు మమ్మునేర్పర్చుకొన్నావు మేము నీ చిత్తము నెరవేర్చనందున నీ కోపము రేపిన వారము. తండ్రీ నీవు శక్తిగలవాడవు గనుక మాకు శ్రమలను, శత్రువులను, కష్టాలు రానిస్తున్నావని పైకి అనకపోయినను లోపల అనుకుంటున్నాము అదే మా పాపము, అదే మా నేరము.

మేము అజ్ఞానులము, కాని నీ దృష్టిలో మేము జ్ఞానులమని నీవు అనుకొంటున్నావని మేము అనుకుంటున్నాము. శ్రమలవలన శ్రమలు కలుగగా విసిగి, కష్టము కలిగియుంటున్నాము. దేవుడు ఎందుకు జబ్బులను, దయ్యములను, పిశాచములను రానివ్వాలని అనుకొంటున్నాము. మాలో ప్రతి వారి మీద చెయ్యివేసి ప్రార్థన వాక్కు వచ్చునట్లు శక్తితో నింపుము. మా ప్రార్థనలో రెండు చిన్న అంశములు అగుపించుచున్నవి.

ఇంకా ఈ కన్వెన్షన్కు ఎంతమంది రావాలో వారిని రప్పించుము. మేము కూటమునకు దేవాలయములో కూడుకోవలసినది కాని పేతురుయొక్క విడుదల కొరకు దేవాలయములో కాక ఇంటిలోనే కూడుకొన్నారు. ఆ విధంగానే మేము దేవాలయములోగాక సామానులు ఉన్న గదిలో కూడుకొనుట తప్పే. బలహీనులలము గనుక ఈలాగు చేసినాము. తండ్రీ! నీ ఇష్ట ప్రకారము చేయనందుకు నీకు అయిష్టులము. నీవు ఇచ్చిన ఏ చిన్న పనియైనను కొన్ని వారములు చేసేవారము. అన్నీ ఇలాగే తండ్రీ! నీ వాక్యములో ఒకలాగ ఉన్న మా క్రియలలో ఒకలాగ ఉన్నను నీవు సహిస్తూ, అయోగ్యులమైన మమ్ము‌ను ఏర్పర్చుకొన్నావు. మేము కొద్దిగా సేవ చేస్తునాము సంపూర్తిగా చేయలేకపోతున్నాము అయినను క్షమించుము. సంతోషించలేక, ఏమిటి? ఏమిటి? ఏమిటి? అని విచారిస్తున్నాము. మాలోని ఆజ్ఞాతిక్రమము క్షమించుము.

మేము నిన్నును నీ కృపను లోకువచేసినవారము. మేము పాపులము అయోగ్యులమని మా యెడల నీవు చూపు కృప నిమిత్తమై నీకు స్తోత్రములు. మేము లోకులకంటే తక్కువ నీ కృపను దిక్కరించేవారమని ఒప్పుకొంటున్నాము. పరమ భక్తులకు కృపలేదు. మేమెందుకు ఆలోచించి విచారపడుచూ నిరీక్షించలేక పోయినందున పాపులము. మాకెందుకు జబ్బులు? అనారోగ్యము కలిగియుండాలి? అనవసరమైన పనులు చేయాలి? ఇవి మాకెందుకు? యుక్తకాలములో మీటింగుకు రాలేక పోవుటయే పాపము. మాకు వచ్చిన దర్శనాలు కొన్ని చెప్పలేక పోవుచున్నాము అందునుబట్టి పాపులము. అన్నిటిలోను నేరస్థులమే. ప్రతి నిమిషము కృతజ్ఞత చూపలేకపోవుచున్నాము. అందరిలో నీవు మమ్ము‌ను ఏర్పర్చుకొన్నందుకు ఎంతగా ధైర్యముతో సంతోషముతో సాగవలసియున్నాము. మాకు విచారము, అవిశ్వాసము

ఎందుకు? ప్రభువా! మమ్మును క్షమించుమనుట హేళనగా యున్నది. కాని తప్పుచేయకుండా ఉంచుమని అడగకుండా ఉండకూడదు. అది అవిశ్వాసము కాదు. నీవు సన్నిధి ఏర్పర్చిన తరువాత ఏర్పాటు గంట మానివేస్తే ఇంకొక గంటలో సన్నిధి దాటించుట మా తప్పు. 10 గంటలకంటే 10 గంటలకేగాని 10:30 గంటలకు ఎందుకు కూడుకోవాలి!

సమయమునుబట్టి మేము నేరస్థులమే. సమయమును బట్టి అవిశ్వాసులము. అజ్ఞానమునుబట్టి నేరస్థులమే. ఎక్కడా నేరస్తులమే. అది తీసివేసికొనలేకపోవుటనుబట్టి నేరుస్తులము. కూటములలోను, బైటకూడా నేరస్థులమే. కూటస్తులు నేరము చేస్తుంటే నాకెందుకు అని అనుకొనకూడదు. మమ్మును క్షమించుమని సిగ్గులేకుండా అడుగవలసి వస్తుంది. ఎన్ని అల్లరులు జరిగినా ధ్యానము చేయవలెను. మీరు మాకు 10 గంటలకు సన్నిధి జరుపుమని చెప్పినారు కాని సమయమునకు సిద్ధపడలేక పోవుచున్నారని నెమ్మదిగా సాధువుగా గద్దించినారు. నేను మీరు– "అన్ని సమయములకు సిద్ధపడలేక పోవుచున్నారని" ప్రభువు అయ్యగారితో అన్నారు. సన్నిధి కూటస్థులు ఆలస్యము చేయుట సన్నిధి లక్షణము కాదు ఇది మీకు బాగా తెలుసు. మావన్నీ లోపాలే అయినను సహించుచున్నావు. ఇప్పుడు మాకు అనుగ్రహించిన సమయమునకు స్తోత్రము. సన్నిధి గురించి మాకు కొంత తెలుసు. కొంత తెలియదు నీవు మాకు తీర్పు చేయుటకు రేపు న్యాయ పీఠముమీద కూర్చుంటే ఆకాశము, భూమి, పరలోకము, దేవదూతలు, స్వంత మనస్సాక్షి, పరిశుద్ధులు, మామీద భూతాలు సాక్ష్యము పలుకుతారు. సన్నిధి కూటస్తులైతే మాత్రము నేరస్తులమైనందున, అయినను నీవు చెప్పిన కూటస్తులమైన మేము ఆ మహిమ స్థితికి రాలేదు. నేరస్థులమైన

మమ్ములను మెచ్చుకొని కొన్ని కొన్ని విషయములలో మమ్మును పొగడుచున్నందులకు కంటనీరు పెట్టుకొనుచున్నాము. తండ్రీ! లోకములో యౌవనస్తులు యౌవ్వన ప్రాయములో జరిపినట్లు టైము ప్రకారము ఇప్పుడుకూడా జరుపునట్లు వేము చేయలేకపోవుచున్నాము. మాకున్న ఆలస్యములకు ఉదా:– స్కూలు జరుపునప్పుడు 5 నిమిషములు ఆలస్యమైనందున లేటు మార్కు వేయవలెనుగదా! పేపరు మిల్లులో పనిచేయువారికి కూలికి వస్తారు 5 నిమిషములు ఆలస్యమైతే కూలి ఇవ్వరు. మాదీ అంతే! తండ్రీ! మేము ఎందునుబట్టి చూచినను నేరస్తులమే. గనుక మమ్మును క్షమించుము. దయగల ప్రభువా! రేపు మీటింగు 9 గంటలకు ఆరంభించవలసి యుండి 5ని॥లు ఆలస్యమైతే అది అక్రమ కూటమగును. ఈ దినమే ఈలాగు చేస్తే రేపు ఏలాగు? ఎవరు ఆలస్యము చేసినా సన్నిధి కూటస్తులు ఆలస్యము చేయకూడదు. మేము సరియైన సమయానికి కూడుకొనునట్లు ఆశీర్వదించుము. దయగల ప్రభువా! రేపు ఎవరు రావలెనో వారిని రప్పించుము. వారికి వాక్యము వచ్చేటట్లు చేసి ప్రేరేపించుము. ఎవ్వరు రాకూడదో వారిని రాకుండా ఆపుచేయుము. రాకూడనివారు సైతాను ప్రతినిధులు. రాకూడని వారికి కీడు తొలగించుము. రాకూడనివారు వస్తే రావచ్చును గాని వారికి మాకు సంబంధము లేకుండా చేయుము. వారిని వారి నోళ్లను బంధించుము. సైతాను వాని దూతలు పిలిచినా పిలువకపోయినా వాటివల్ల కీడు కలుగుకుండా చేయుము. ఈ మా ప్రార్థన త్వరగా రానైయున్న నీకుమారుడు మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా అడిగి వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

# 2. సన్నిధి సహవాస పాఠము

**నిర్గమ. 33:14; మార్కు. 9:2-7; 1యోహాను. 1:7.**

*"సన్నిధియందె అన్నియు పరి-ష్కారమగును తెలిసికొనుము = సన్నిధిలో నీవున్నయెడల-సన్నిధి నీలో ఉండును సుమ్మీ"*

*॥ఏకాంత॥*

ప్రార్థన: త్రియేకుడవైన తండ్రీ! సకల సంపదలకు నిలయమైన నీ సన్నిధి సహవాస భాగ్యము అందుకొనుటకు ఈ దిన వర్తమాన పాఠము నీ బిడ్డలమైన మాకు వినిపించుము, నేర్పించుమని ఈ మా ప్రార్థన నీ కుమారుని పరిముఖముచూచి ఆలకించుమని వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

1. ప్రభువు మనతో సహవాసముగా ఉండేటందుకు బైబిలు ఇచ్చాడు. అనగా బైబిలుద్వారా మాట్లాడుచున్నాడు.

2. మనము ప్రభువుతో తిరిగి సహవాసము చేయుటకై ప్రార్థన ఏర్పాటు చేసియున్నాడు.

3. మనము సంఘముతో సహవాసము చేయుటకై **దేవాలయ ఆరాధన** అనుగ్రహించియున్నాడు.

4. మనము ఇతరులతో సహవాసము కలిగియుండుటకై **సువార్త పని** అనగా వీధి ప్రసంగములు ఏర్పర్చియున్నాడు.

*5. పరలోక వాస్తవ్యులతోను, దేవదూతలతోను సహవాసము కలిగియుండుటకై* **సన్నిధి కూటము** *ఏర్పర్చియున్నాడు.* మనము స్వయముగా ఏర్పర్చేది ఏదనగా పునరుక్తి కూటము. అది ఆత్మ బలము కొరకు. ప్రభువు ఎఫెసీ సంఘముతో చెప్పినమాట సన్నిధి కూటము ఏర్పర్చియున్నాడు. సన్నిధి కూటము సరిగా చేయకపోతే 1) జబ్బు చేయును 2) కుటుంబ కలహములు

3) సంఘ కలహములు వచ్చును. ఆ సన్నిధికూటము ఎందుకనగా భూలోక విశ్వాసులతోను, పరలోక విశ్వాసులతోను, పరిశుద్ధులతోను, దేవదూతలతోను సహవాసము కలిగి ఉండేటందుకు మనకు......

1. మొదటి ప్రేమ రావలెను

2. మొదటి స్థితి మరలారావలెను

3. మారు మనస్సు పొందుము

4. మొదటి క్రియలు చేయుము. ఈ 4 ఉండవలయును. ప్రకటన 2:1-7; 3:3.

పునరుక్తి కూటములో పై 4 వరుసలమీద ఆధారపడి మీటింగు జరుపవలెను. ఇదే పునరుక్తి కూటము.

**(ఎ) సన్నిధి షరతులు:-**

1. కొందరు అనుదినము కూడుకొని సన్నిధి కూటము చేసికొనుట ధన్యత.

2. అట్టిది నెరవేరనప్పుడు ఎవరిమట్టుకు వారే ఒంటరిగా సన్నిధి కూటము పెట్టుకొనవచ్చును.

3. దేవునిమీద ఇష్టము వచ్చిన అవసరముగల ప్రశ్నలువేసి జవాబులు పొంది వ్రాసికొనవచ్చును.

షరా:- జవాబు వచ్చేవరకు కనిపెట్టవలయును.

4. ఇట్లు చేయుట వల్ల అనేకమైన మర్మములు నూతన విషయములు బైలుపడును.

5. దేవుడు కనబడును మాట్లాడును, వ్రాసిచూపించును ఇది ఎంత ధన్యత.

షరా:- సన్నిధి కూటము నిర్లక్ష్యము చేసినందువల్ల ఇన్ని మిషనులు ఏర్పడినవి. బేధాభిప్రాయములు, వాగ్వివాదములు లేచినవి.

షరా:- అనగా పైన చెప్పబడిన 1టిని, 5ను క్రమముగా చేసిన యెడల శ్రమలను పాపములను, సైతానును జయింపగలము.

**(బి) సన్నిధి కూటము జరుపు విధము:-**

1. మనో నిదానము కుదరకపోయినను సరే సన్నిధిమానకూడదు.
2. ఇష్టము లేక పోయినను సరే సన్నిధి మానకూడదు.
3. సమయము లేకపోయినను సరే సన్నిధి మానకూడదు.
4. సరియైన స్థలము కుదరక పోయినను సరే సన్నిధి మానకూడదు.
5. పాపస్థితి యున్నను సరే సన్నిధి మానకూడదు.
6. జబ్బుగా ఉన్నను సరే సన్నిధి మానకూడదు.
7. ఇబ్బందిగా యున్నను సరే సన్నిధి మానకూడదు.
8. అవమానముల పాలగుచున్నను సరే సన్నిధి మానకూడదు.
9. భయముతో నిండుకొన్నను సరే సన్నిధి మానకూడదు.
10. మతి చాంచల్యము ఉన్నను సరే సన్నిధి మానకూడదు.
11. ఏదియు సమకూడకపోయినను సరే సన్నిధి మానకూడదు.
12. ఒంటరిగానైనను సరే, దేవుడు జవాబు ఇచ్చినా సరే, ఇవ్వకపోయినా సరే, సన్నిధి మానకూడదు.
13. దేవుడు నిన్ను గద్దించినా సరే, కూటము జరిపి తీరవలెను.

షరా:- సన్నిధిలోనికి వెళ్లిన తరువాత ఈపైనున్న లోపములు వాటంతట అవే బైటికి వెళ్ళిపోవును, సరిపోవును ఉదా:- చీకటిలో దీపము ఎందుకు? అనేవారుండరు. దీపము వెలిగించి చీకటి గదిలో పెట్టి చూడు ఏమి జరుగునో! ఎలుకలు ఒక ప్రక్కనుండి పారిపోవును ఒక దరినుండి జెర్రిలు పారిపోవును, ఇంకేమి ఉండునో అవన్నియు పారిపోవును. పారిపొండి అని నీవు చెప్పితివా? నేను చెప్పితినా? ఆ వెలుగునకు అవే పారిపోవును. అలాగే సన్నిధి కూటములలోనికి వెళ్ళితే ఉండలేనివి, ఉండకూడనివి పారిపోవును.

**(సి) సన్నిధి కూటముయొక్క దర్శన వ్యక్తులు:-**

1. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు వచ్చెదరు.
2. దేవదూతలు వచ్చెదరు
3. పరలోక పరిశుద్ధులు వచ్చెదరు
4. భూలోక పరిశుద్ధులు వచ్చెదరు.
5. భూలోక అవిశ్వాసులు వచ్చెదరు.
6. దయ్యము, సాతాను వచ్చును.
7. పరలోకము చూడవచ్చును.
8. భూలోకము చూడవచ్చును.
9. పాతాళ లోకము చూడవచ్చును.
10. గతించిపోయినవి చూడవచ్చును.
11. ఇప్పుడు జరుగుచున్నవి చూడవచ్చును.
12. ఇకముందుకు జరుగనైయున్నవి చూడవచ్చును.

షరా:- ఇట్టి ధన్యతలు మనుష్యులు పోగొట్టుకొనుచున్నారు. ఏ మతస్థులైననుసరే, ఈ ధ్యానకూటము చేయవచ్చును. ప్రతి కూటములో ఎవరు మట్టుకువారు వారు కనిపెట్టండి.

(డి) ప్రార్ధనాకాల స్థానాదులు:-

1. మనస్సులో లేచుటతోనే ప్రార్థించవలెను.

2. శుద్ధీకరణాచారములతో మనస్సులో ప్రార్థించవలెను

3. భుజించునప్పుడు మనస్సుతో ప్రార్థించవలెను. మీకిష్టమైతే బోజనాంతరమున స్తుతి చేయవలయును. ప్రార్ధనంటే అన్నానికి ప్రార్ధన! తిన్నాక ఏమి ప్రార్ధన? తినునప్పుడు గొంతు పట్టకుండ చేసినందుకు స్తోత్రములు.

4. పని చేయునప్పుడు మనస్సులో ప్రార్ధన చేయవలెను.

5. విశ్రాంతి సమయములో మనస్సులో ప్రార్ధన చేయవలెను.

6. మెళుకువ వచ్చినప్పుడు మనస్సులో ప్రార్ధన చేయవలెను.

7. శ్రమకాలములో, వ్యాధి కాలములో, అక్కర కాలములో మనస్సులో ప్రార్థింపవలయును.

8. సమయమప్పుడు, అసమయమప్పుడు, ఏమి తోచనప్పుడు మనస్సులో ప్రార్థించవలెను.

9. క్రొత్త మనిషి ఎవరైనా ఎదురుపడినప్పుడు అతనిగూర్చి ప్రార్ధన చేయవలయును (అయ్యగారు ధవళేశ్వరము జట్కాలో వెళ్లేటప్పుడు కనబడిన వారందరినిగూర్చి ప్రార్ధన చేసిరి).

10. విచారకరమైన సంగతులు వినబడినప్పుడు మనస్సులో ప్రార్థన చేయవలెను.

11. భయంకరమైన సంగతులు వినబడినప్పుడు మనస్సులో ప్రార్థన చేయవలెను.

షరా:- మనస్సులో ప్రార్థన అనగా- స్తుతితో కూడిన ప్రార్థన. వట్టి ప్రార్థనకాదు.

12. మరియు నీకు ఎక్కువ తీరుబడి ఉన్నప్పుడు ప్రార్థన చేయక ఉన్నప్పుడు ఆత్మ తండ్రి అందించే ప్రార్థన చేయవలెను.

13. మోకాళ్లమీద కళ్లు మూసికొని చేతులుకట్టి చేతులు పైకెత్తి ఇట్టి ప్రార్థనాచారముగాని, ప్రార్థనకాదు. హృదయములో ప్రార్థన ఉండును, కాని ఈ ఆచారముకూడా అవసరము. ఇది లేకుండ చేయవచ్చును. మీకు చాలా బాధ కలిగినప్పుడు ఏలాగు ప్రార్థిస్తారో ఆలాగున జాలి హృదయముతో ప్రభువు నా ప్రార్థన కొట్టివేయడు, తప్పక నెరవేర్చును అని పట్టు ప్రార్థన చేయవలెను. మనుష్యులమీద, వస్తువులమీద, జీవసాధనముమీద ఆనుకొంటే లాభములేదు. కేవలము దేవునిమీదనే ఆనుకొనవలయును. మేము పోలీసువారికి (క్రైస్తవ సంఘమును, బైబిలు మిషనును, మిషను పనులకు ఆటంకము కలిగించువారిని గురించి) తెలియజేయము తెలియజేస్తే మరింత శ్రమ వస్తుంది, గనుక మేము శ్రమలైనా ఓర్చుకొంటామని మన విశ్వాసులు అంటున్నారు. పరిశుద్ధాత్మకు ఆదరణకర్త అని పేరుయున్నది, గనుక ఆ దైవాత్మయే వారిని ఆదరించవలెను. ఆ శ్రమలలోనికి మీరు వెళ్లితే అగ్నిలోనికి వెళ్లినట్లే కొంతమంది చంపబడితే

చంపబడవచ్చునుకూడా అని వారు అన్నారుకదా మిమ్ములను ఏమి చేయుదుమో ఇప్పుడు చెప్పుము అనుటలో అదే అర్థము. అదే ప్రభువా! వారి దుష్ట ప్రయత్నములను ఆపుచేయుము అనే ప్రార్థన ఎప్పుడో ఆపుచేయుటకాదు ఇప్పుడే ఆపుచేయుమని ప్రార్థన చేయండి.

మీరు చేసే ప్రార్థనకు జవాబు మీకే తెలియునట్లును ఆ శ్రమలను ఆపుచేయుము, మాపుచేయుమని ప్రార్థించండి. ఇప్పుడు ఈ ప్రార్థన చేయుగా మంచి తలంపులుగాని, దర్శనముగాని వస్తే చెప్పండి ఇప్పటికీ శ్రమలతో ఉన్న వారిని తెలిసికొని ప్రార్థిస్తే ఇంకా ప్రేరేపణ కలుగగలదు.

### (ఎఫ్) సన్నిధి కూటము రూల్స్:-

కాలక్రమేణ మోషేగారు వేసినటువంటి గుడారము కావలెను, ఆలాగున గుడారము (సన్నిధి గది) ఏర్పరచుకొని సన్నిధి సహవాసము క్రమముగా జరిగించవలెను. ఆలాగున క్రమముగా జరిగించనియెడల హాని రావచ్చును, గనుక సన్నిధి కూటమునకు అందరిని రానీయకూడదు. ఆ కూటమునకు మెంబర్లును, ప్రభువే తీసికొని రావలెను గాని మనము బలవంతముగా తీసికొని వచ్చుటకు ప్రయత్నము చేయకూడదు. సన్నిధి కూటమునకు తాత్కాలిక మనుష్యులను రానీయకూడదు, ఎవరిని పిలువకూడదు. ప్రార్థన మెట్ల ప్రకారము మనలను మనము నలుగగొట్టవలెను. సన్నిధి కూటమునకు ఆలస్యముగా రాకూడదు. రోజునకు ఒక ప్రశ్నవేసి ఆమేన్ అనిచెప్పి సన్నిధిలో మౌనముగా ఉండవలెను. సన్నిధిలో ఇద్దరే ఉంటే వారి జత

ప్రభువుకూడ వచ్చి మోకరించును. ముగ్గురు ఉంటే నాల్గవ వానిగా వచ్చి ఆయన మోకరించును. ఆయన ఇక్కడ మోకరించినగాని, ప్రభువు పరమందు ఉన్న తన తండ్రియొద్దనే ఉండును. అనునిత్యము దైవసన్నిధిని చేయువారు.

1. స్నానము చేయవలెను

2. ఉతికిన బట్టలు కట్టుకోవలెను

3. ప్రభువుమీద ప్రశ్న వేయునప్పుడు బహు భయముతోను, వణకుతోను ప్రశ్న వేయవలెను.

4. ప్రభువు ఒకానొకప్పుడు నవ్వించును. నేను మనుష్యులలో ఒక మనిషినయ్యాను అని నవ్వించే మాటలు సంతోషము కొరకు చెప్పును.

ఇల్లు వాకిలి సామానులు-యెల్ల శుద్ధిగ నుండవలెను
= ఉల్లాసముతో దేవుని సన్నిధి-నూరక యుండవలెను విసుగక
॥ఏకాంత॥

**ప్రార్థన:-** దయానిధివైన మా పరలోకపు తండ్రి! మాకును అట్టి సన్నిధి సహవాస భాగ్యము అనుగ్రహించుము ఆమేన్.

# 3. సన్నిధి నిబంధన

**ఆది. 15:9-21; మత్త. 5:17-20, రోమా. 3:4.**

ప్రార్ధన:- దయానిధివైన తండ్రీ! త్రియేకుడా నీకు వందనములు, ఎందుకనగా ఏనాడు లేని సన్నిధి కూటము నీవు కనిపెట్టి ముఖ్య స్థానముగా చేసినందుకు వందనములు. మేము ఇంతలో శరీరము విడిచి పరలోకానికి రాలేమని పరలోకాన్ని తెచ్చి, మా మధ్యపెట్టినందుకు వందనములు. మేము ఎగిరి రాలేమని నీవే ఎగిరి వచ్చి మాతో మాట్లాడుచున్న నీకృపనుబట్టి నీకు స్తోత్రము. మేము కష్టము అనక కూడుకోవాలేగాని నీవు క్రొత్త సంగతులే తెస్తూ చెప్పుచున్నావు. ఇన్నాళ్లకు నీ ఏర్పాటు ప్రకారము నెరవేర్చుచున్నందున స్తోత్రములు ఆమేన్.

**దైవ సన్నిధి:-** అనగా దేవుడు, మనిషి, దేవదూతలు ఉండేది. దేవుడు ఉండేది దైవ సన్నిధి, గాని వీరు దైవసంబంధికులే. సన్నిధి అంటే వీరుకూడ ఉంటారు. సన్నిధిలో తండ్రి,కుమార, పరిశుద్ధాత్మలుందురు. కొందరు మన మీటింగునకు వచ్చి ఈలాగున అనగలరు....ఏది? వారు ముగ్గురున్నారన్నారు? ఏరి? మాకు కనబడుటలేదేమి? ఆ వేదికపైన ఒక నాయకురాలు కనబడుచున్నది. కొందరు నాయకులు కనబడుచున్నారు. మరికొందరు లౌకికులు కనబడుచున్నారు. కాని వారు ముగ్గురు కనబడుటలేదేమి? అని అందురు. అందుకు.....జవాబుగా మనమేమి అనవలెనంటే.... మీరు చూడడములేదేమి ("వారు ఉన్నారు, అదిగో చూడండి") అని అనవలెను. ఇటువంటి సందర్భమునకే సాధు సుందర సింగు దానికేం అన్నారంటే బాగా

తేరిచూడండి మీ ప్రక్కనే గార్డియన్ ఏంజిల్ (Guardian Angel) ఉన్నాడు, మీరు చూడకపోతే కనబడడు అని అన్నారు. ఈ ప్రశ్ననుబట్టి మనిషి ఎంత అవిశ్వాసియో! ఎంత గుడ్డి మహాత్ముడో! తెలిసికొనవచ్చును. బహిరంగముగా కనబడని దేవుడు మనకు లేడు.

సన్నిధి అనగా దేవుడు ఒక్కడే. సన్నిధి అనగా కూర్చుని కూర్చుని వెళ్ళి పోవడముకాదు. మనిషి దేవునియొద్ద నుండి సమాధానము వచ్చేవరకు ఉండడము అదే సన్నిధి. గనుక మీ ఇంటిలో స్థాపించుకుంటే మీ ఇంటిలో ఉన్నవారందరు వచ్చేవరకు సన్నిధి ఉండును. సన్నిధి అనగా వేచి ఉండడము, వెళ్ళిపోవడముకాదు, దైవ సన్నిధి మనకు ముందే ఉండును. ఇద్దరు ముగ్గురు ఎక్కడ ఉందురో వారి మధ్య ఉంటానుకాదు ఉన్నాను అని అన్నారు. మనము ఎంత త్వరగా సిద్ధపడి సన్నిధికి వెళ్ళి కూర్చున్నప్పటికిని ప్రభువు మనలను చూచి త్వరగా సిద్ధపడలేకపోవుచున్నారనును. మనయొక్క సిద్ధపడటము ఏమోగాని ఆయన ఎదురు చూస్తుంటారు గనుక ప్రభువు మెచ్చే సిద్ధపాటు కలిగియుండవలెను. ఆయన ఏర్పాటు సమయమునకు మనము సిద్ధపడి రాకపోవడము, ప్రతి దానికి ఆలస్యముగా రావడము మనకు చిన్నప్పటినుండి ఇట్టే ఆలస్యము అలవాటైనది.

ఉదా:– బడిపిల్లలు మొదటి గంట అయినదేగాని రెండవ గంట కాలేదు అని ఆలస్యముగా వెళ్ళుదురు. అది అలవాటైనది. ఆలాగే గుడికి వెళ్ళే భక్తులు మొదటి గంట అయినది రెండవ గంట కాలేదు ఇంకా కీర్తన ఎత్తలేదు అని అనుకొందురు. ఈలాగున మనసొంత మనస్సులో సిద్ధపడడము మనకు అలవాటైనది. ఆ

అలవాటు సన్నిధి దగ్గరకుకూడా వచ్చును. ఇంతేకాదు. ఇది రాకడ వరకుకూడా వచ్చును. రాకడవరకు ఇట్లే ఉండును. అందుచేత మన సొంత సిద్ధపడుట అనేదానిని తెగ తెంపుచేసికొనవలెను. ఈమధ్య సిద్ధపడకపోవుట అంత గొప్ప నష్టము ఉండకపోయినను, రాకడ సమయములో గొప్ప నష్టము కలుగును. ఆఖరున అట్టి గొప్ప నష్టము కలుగును గనుక జాగ్రత్త సన్నిధికి సమయానికి సిద్ధపడివెళ్ళాలి అనేది, అది శరీరములో లేదు, మనస్సులో ఉన్నది. అది అసలు మనస్సులోనే ఉన్నది, ఆ కిటుకు, ఆలస్యముగా వెళ్ళితే పంతులుగారు లేటు మార్కువేసి సంతకము చేస్తాడు.

1. సన్నిధిలో దేవుడు ఉన్నప్పటికిని అది మనకు చాలదు. సంపూర్తి కాదు ఆయన మనకు స్పష్టముగా కనబడవలెను. అప్పుడు అది సంపూర్ణ సన్నిధి.

2. అదియు చాలదుగాని ఆయన స్వయముగా మాటలాడవలెను అది సన్నిధి.

3. అదియు చాలదు. మనము వేసిన ప్రశ్నలకు, ప్రతి ప్రశ్నకు ఆయన జవాబుచెప్పవలెను. అదియే సన్నిధి. ఈ మూడు కలిగియుంటే సన్నిధి. సంపూర్ణ సన్నిధి (ఆయన కనబడుట, మాట్లాడుట జవాబు చెప్పుట).

4. పై మూటిలో మొదటిది:- 1) కనబడుట దర్శనము కలుగుట 2) మాటలాడుట, ఇది దేవుడు స్వయముగ దర్శనమువలె మాటలాడు కార్యము అయియుండును కాని మన సంబంధములేదు. మొదటి రెంటిలో మన సంబంధములేదు గాని మూడవ దానిలో మన సంబంధమున్నది. మనము ప్రశ్నలు అడిగే

విషయములో మన సంబంధమున్నది చేరింది. ఈ మూటిలో ఏది తక్కువైన సంపూర్ణ సన్నిధికాదు.

5. మొదట దర్శనము కలుగవలెనుగదా! కాని దేవుడు కనబడవలసినది గనుక దానికి బదులుగా, దూతలు మారు వేషముతో అనగా వెలుగు దూత వేషముతో కనబడును. అదే భ్రమపరచు ఆత్మ. ఇది భయంకరమైన స్థితి. ఎందుచేతనంటే హృదయములో ఏదోఒక కళంకముండును.

ఉదా:- శిష్యులు ప్రభువును నీటిమీద నడచుట చూచి భూతమనుకున్నారు. ఆలాగే భూతమును చూచి ప్రభువు అనుకుంటారు. మనము ఇంతపెద్ద మనుష్యులము! అయినప్పటికీ మన కంటిలో పువ్వుగాని పొరగాని ఉన్నయెడల వస్తువు ఉన్నది ఉన్నట్టుగా కనబడదు. అప్పుడు మోసము కలుగును జాగ్రత్త. తరచూ సన్నిధి అనుభవములు నివృత్తి చేసుకొను మనకు మోసము కలుగదు. ఎందుకంటే సందేహమున్నప్పుడు సన్నిధిలో ప్రశ్నించుట మనకు గలదు. గనుక మనము భయపడనక్కరలేదు. శిష్యులకు తప్పు దర్శనము (అర్ధము) అగుట ఎందుకనగా వారి హృదయములో భయమున్నది అందుచేత భయపడిరి. కాబట్టి భక్తులకు భయము పాపముకాకపోయినను పాపమగును. శిష్యులకు ప్రభువునందు అభిమానమున్నప్పటికిని భయపడిరి. శిష్యులకు యేసుప్రభువు శక్తిమంతుడని తెలిసే ఉన్నది. ఆలాగైతే యేసుప్రభువు నీటిమీద నడిచే శక్తిగలవాడని తెలిసి భూతమని ఎందుకు అనుకోవాలి? ఇది ఏలాగున్నదంటే వారికి భూతముయొక్క సంగతులు ఎక్కువ అలవాటు అయినట్టున్నది.

**ఒక కథ:–** ఒకప్పుడు జపానువారు చైనా దేశము వారిపైకి యుద్ధమునకు వెళ్లినప్పుడు అందరును పారిపోయిరి. ఒక్క క్రైస్తవ కుటుంబములో తల్లిదండ్రి పిల్లలు ప్రార్ధనలో ఉన్నారు, అప్పుడు ఆ వేరే దేశపు యుద్ధదండు నాయకుడు వచ్చి అందరు పారిపోతే మీరెందుకు ఇక్కడున్నారు? అని అడుగగ, వారు మేము క్రీస్తుయొక్క సన్నిధానములో ఉండి ప్రార్ధనచేయుచున్నాము అని ఆ నాయకుని భాషలో జవాబిచ్చెను. అప్పుడు ఆ నాయకుడు ఆ మాటలకు మా భాష నేర్చుకొని ఎన్నాళ్లయినది అని అడిగెను. అప్పుడతడు నేను నేర్చుకోలేదు ఇప్పుడే యేసుప్రభువు ఆ భాషను నాకిచ్చినాడని చెప్పెను. ఆ నాయకుడు కీడు చేయకుండ (ఆశ్చర్యపడి) వెళ్లిపోయెను. సన్నిధిలో దాగినందులకు వారికి కాపుదల వచ్చిందా లేదా?

సన్నిధి ఉన్నను శ్రమలు తప్పలేదు. సహించిన
దానికంటే ఎక్కువ పంపడనే వాగ్ధానము తట్టుచూడగా
సన్నిధికాంతి క్రమముగా మనమీదికి వచ్చును.

సత్ = మంచి – సన్నిధి = మంచి బ్యాంకు లేక మంచి ధననిధి

సన్నిధి = బ్యాంకు = మంచి ధననిధి ఉండే బ్యాంకు.

అయ్యగారిని ఘనపరచుమని మాకును చెప్పుము ఆమేన్. నిజమేనా అని అడిగితే తప్పు అందురు. సమానమే గనుక మాకును చెప్పుము అని అనవచ్చును.

**సత్య నిధి (నీతి) ఉన్న సన్నిధి:–** సత్ = మంచి అని అర్ధము. హిందువులు ఒక పేరు పెట్టుకొంటున్నారు. సద్ = చిత్త ఆనందము. చిత్ అనగా కోరిక.

సద్ చిత్ = మంచి కోరిక = మంచి కోరికయందు ఆనందము కలిగినవారు ఆ పేరు హిందువులు పెడతారు. వ్యాకరణ సూత్రము ప్రకారము. 1) సద్ 2) చిత్ 3) ఆనందము. ఈ మూడు కలిపేటప్పుడు 'చ' క్రింద ఇంకొక 'చ' కలిపితే అపుడు సచ్చిదానందము = మంచి కోరికయందు ఆనందించువాడు. మనమందరము మంచి కోరికయందు ఆనందించవలెను అది ఎంత హిందూమత నామమైనను మంచిమాటే మంచిపేరే. అది మన క్రైస్తవులును పెట్టుకొనవచ్చును.

అది హిందూమత నామము అయినను సరేగాని అది తెలుసును నామము. అందుచేత మనమును ఆ పేరు పెట్టుకొనవచ్చును. అది ఏ దేవతపేరు కాదు. తెలుగు భాషలోనిపేరు. క్రైస్తవులు బైబిలుపేరులు పెట్టుకొనవచ్చును, ఏలాగంటే మత్తయి, మార్కు, లూకా, యోహానులు ఇవి రెండు రకములు 1) బైబిలుపేరులు. 2) ఇంగ్లీషు పేరులు ఉదా:- ఆల్ఫ్రెడ్ హౌస్, మొదలైనవి క్రైస్తవులు పెట్టుకొను పేర్లు 3 రకములుగా కలవు. అవి 1. బైబిలు పేర్లు 2. ఇంగ్లీషు పేర్లు 3. తెలుగు పేర్లు.

బైబిలు పేర్లు పెట్టుకొంటే అర్ధములు తెలియవలెను. రాజమండ్రిలో ఒక టీచరు తన పిల్లలకు బైబిలు పేర్లు పెట్టలేదు. గౌరవముగా పిలువరని మత్తయి అనుపేరు పెట్టుకొంటే....ఓరి... మత్తయిగో అని అంటారు. అందుచేత భాస్కరరావు, అనంతరావు, శుభాషమ్మ అనే పేర్లు పెట్టుకుంటారు. సద్ అనగా మంచి అని చెప్పితినిగదా! కృపానిధి అని అంటే అర్ధము ఏమి? దయానిధి అంటే ఏమి? ధననిధి అంటే ధననిధి = ధనరాసి, అట్లే సన్నిధి. అట్లే మనకూటములు, "సన్నిధి కూటము" అంటే "మంచితనము

ఎక్కువగానుండేది." సత్ నిధి = మంచితనము ఎక్కువగా ఉండేది. ***అనగా సన్నిధి కూటము చేయువారు. ఎక్కువ మంచితనము నిధిగ కలిగి ఉండవలెను. మంచితనము లేనియెడల సన్నిధి కూటముకాదు.*** (మనవారు) ఏమంటారు:- 1) వారికి దర్శనములు వచ్చుచున్నవి. మాకు రావడములేదు. ఆ కూటములకు దర్శనములు వచ్చుచున్నవి మాకు రావడములేదు. అట్లు అనుకొనువారు చేయునది సత్‌నిధికాదు. సన్నిధి కూటములో ఉన్నవారికి అభిప్రాయ బేధముంటే సన్నిధికాదు. అసలు సత్‌నిదే గొప్పది గాని మనము దానికి దైవసన్నిధి అనుమాట చేర్చుచున్నాము. గనుక సత్‌కంటే మంచిది దైవసన్నిధి. లోకములో మామూలుగా ఉన్న మంచితనముకంటే దైవసన్నిధి కూటాలలో ఎక్కువ మంచి ఉండవలెను అని ప్రభువు (అయ్యగారికి) చెప్పినారు.

ఉదా:- పరిసయ్యులకు నీతి ఉన్నది. అది ధర్మశాస్త్ర ప్రకారమైన నీతి, అది ఆచారనీతి. ప్రభువు శిష్యులకు ఏమిచెప్పెను? ఆ నీతి మంచిదే గాని అది మీకు వద్దు. (మత్తయి 5:20)న ఉన్నవాక్యములో శాస్త్రులయొక్కయు, పరిసయ్యుల యొక్కయు నీతికంటే మీనీతి ఎక్కువ కాకపోతే మీరు పరలోక రాజ్యమునకు రారు అని ప్రభువు చెప్పెను. లోకములో ఉన్న మంచితనము పరలోకమునకు తీసికొని వెళ్ళగలిగినంత మంచితనముకాదు. క్రైస్తవులు అప్పుడప్పుడు ఒక్కమాట అంటారు, అంటున్నారు, అదేమంటే మనకంటే హిందువులే నీతిగా నడుచుకొంటున్నారు. ఆ హిందూవులు ఏమంటున్నారు? మన క్రైస్తవులలో మంచి బోధ ఉన్నది గాని ఆ బోధ ప్రకారము క్రైస్తవులు నడవడము తక్కువ. అందుచేత హిందువులు ఏమంటున్నారు? మీ క్రైస్తవులలోకంటే

మా హిందువులలోనే నీతి ఎక్కువ నీతి ఉన్నది. హరిశ్చంద్రుడు ఎన్ని కష్టాలున్నను సత్యము తప్పలేదు. అట్టివారు మీలో తక్కువ అని నిందిస్తున్నారు.

కాబట్టి అన్ని క్రైస్తవ మతశాఖలలో ఉన్న కూటములలో ఉన్న మంచితనముకంటే మన కూటములలోను, మన బైబిలు మిషను కూటములలోను, అయ్యగారి కూటములలోను, సన్నిధి కూటములో ఉండవలెను. ఆలాగు మీ సన్నిధి కూటములలో మంచితనము లేనియెడల ఎత్తివేయవలెను. శాస్త్రుల నీతియు, పరిసయ్యుల నీతియు తగ్గినందువల్ల క్రమముగా వాటంతట అదే అంతరించిపోయింది. అది ఆచారమేగాని భక్తిగాదు. కాబట్టి సన్నిధి కూటస్తులు మంచి ప్రశ్నలు వేసినప్పుడు దర్శనములు వచ్చినా, మంచివర్తమానములు వచ్చినపుడు సరిగా వ్రాయకపోయినా వాటిని సరిగ్గా వ్రాసి, అచ్చు వేయించండి అప్పుడు మీ నీతి తక్కిన క్రైస్తవులు ఆచార నీతికంటే ఎక్కువై ఉంటుంది.

మంచితనము ధననిధివలె ఉండవలెను. నిధి అనగా ఈ కాలమున=(Bank) భోషాణము ఈ రెండు దానికి సరిపోవును. దానియొక్క అర్ధము ఏదంటే = Bank = భోషాణము.

"నేను నీలో నీవు నాలో–లీనమైనట్టే యనుకొనుము = గాన నీకు లేని దేది–పోనిదేది – రానిదేది ။మనోవిచారము॥

ప్రార్థన:– ప్రభువా! దయగల ప్రభువా! నీవు నరులకు ఏమియు తక్కువ చేయలేదు.

1. కావలసినంత సూర్యకాంతి దయచేసినావు.
2. కావలసినంత చంద్రకాంతి దయచేసినావు.

3. కావలసినంత వర్షోదకము దయచేసినావు.

4. కావలసినంత గాలి దయచేసినావు.

5. స్వేచ్ఛగా తిరగవలసినంత నేల దయచేసినావు.

6. కావలసినంత పంట, పండ్లు, సముదాయము చేసినావు.

7. భూగర్భములోనుండి లోహములు దయచేసినావు. మనుష్యునకేమియు తక్కువ చేయలేదు. ఇదంతయు మనిషికి దయచేసిన ధననిధి ఇది మాత్రమేకాకుండ మరొక ధననిధి దయచేసినావు.

8. బైబిలు గ్రంథముద్వారా అనేకవరములు దయచేసినావు. ఇది ఒక విధమైన ధననిధి. ఈ రెండు రకములైన ధన నిధులను ఉదహరించుచు నీ సన్నిధిలో స్తుతించువారే మహాధన్యులు అగుదురు అట్లు స్తుతించి ధన్యులు కాగలస్థితి ప్రభువు అనుగ్రహించును గాక! ఆమేన్.

# 4. విద్యలేని విద్య - దైవ ధ్యాన విద్య

**1రాజు. 18:42-44; యోహా. 1:43-50; 1థెస్స. 4:15-17.**

ప్రభువా! మాకు ధ్యానశక్తిని, ధ్యానాశక్తిని దయచేయుము. ఆమేన్.

"నన్ను నమ్మి విద్య నేర్చుకొన్న యెడల పండితులే = అన్నిటిలో నీ అపజయము జయ - మగును జయమును జయమగును ॥మనో॥

6-1-50 రాత్రి ఝామున ఏమి చేయకుండనుండగ తండ్రి, కుమార, పరిశుద్ధాత్మవైపు చూస్తూ ఉండగా ఒక దూత వచ్చి పరమండలమునుండి "హల్లెలూయా," "హల్లెలూయా," "హల్లెలూయా" అనెను. ఇది ఒక క్రొత్త పద్ధతి.

ఇదియొక విధమైన 1. ప్రార్ధనకాదు 2. స్తుతికాదు 3. కనిపెట్టుటకాదు. కనిపెట్టుట అనగా ఏదోయొకదాని కొరకు కనిపెట్టుట ఉదా: క్రిస్మస్ దినమున పిల్లలు బహుమతుల కొరకు కనిపెట్టుట. అదికాక వేరొకటి. మనస్సులో స్తుతి ఉన్నప్పుడు పెదవులతో గాకుండ, ధ్యానములో ఉన్నప్పుడు ఎ) పరలోకమునుండి, సింహాసనమునుండి ఏదో ఒక వాక్కు రావలయును. బి) లేదా హృదయమునుండి రావలెను. ఉదా:- పెరుగులో కవ్వముపెట్టి వెన్న వచ్చు వరకు చిలికినట్లు చేయవలెను. దానికొక పేరు అది వట్టి "స్తోత్రము" దానియందు మరేవిధమైన అంశముండదు తండ్రి అంశమే స్తోత్రము. గట్టి స్తోత్రమనగా దేవుని దగ్గరనుండి బహుమానము వచ్చువరకు చేయుట. వట్టి స్తోత్రముకాదు కాని మనము అన్నిటికి మించినది ప్రభువుకు మహిమ తెచ్చునట్లు స్తుతి చేయవలెను.

**ప్రార్థనా సమాజములో:-** 1) ప్రార్థనకు కుదరవలె 2) స్తుతి చేయుటకు కుదరవలె 3) కనిపెట్టుట కుదరవలె 4) వట్టి స్తుతి కుదరవలెను. స్తుతి ఎక్కడిది? లోపలినుండి హృదయమునుండి వచ్చినది గాని నిన్నరాత్రి వచ్చిన స్తుతి (అయ్యగారికి) పరమండలమునుండి అనగా పైనుండి వచ్చినది. నా స్తుతికి మారుస్తుతి వచ్చెను పరలోకమునుండి వచ్చెను. ***"దేవస్తోత్రగానముల్‌పై దివ్యస్థలములో -దేవమారు గానముల్-"***అదే ఇప్పుడు వచ్చినది.

"మారుగానమెప్పుడు" ఉండును? క్రిస్మస్‌నాడు (దేవదూతలు) వారికెందుకు స్తుతి? మనకొరకు రక్షకుడుగదా! అయితే ఒక పాపి మారు మనస్సు పొందిన పరలోకములో సంతోషము. అదే క్రిస్మసు దినమున దూతల మారుస్తుతి. మనము భూలోకములో "హల్లెలూయా" అనగా పరలోకములో కూడా మారుస్తుతి జరుగును. పాత నిబంధనలోనివారు చాలా ధ్యానము చేసిరి. మోషే దివారాత్రులు చేసెను. సుందర్‌సింగ్ గారుకూడా (40 దినములు ఉపవాసము) అట్లే చేసెను, కానికొంత కాలమునకు శరీరమునకు శక్తి తగ్గెను. ఇప్పుడు ఆయన ఆత్మకు కోపమువచ్చినా, తన నివాసము (శరీరము) కృశించగా నేనెట్లునుందునని ఆయన ఆత్మ పరదైసునకు పోయెను. అక్కడ అనేక రకములైన (దర్శనములు) చూచెను. అనేక భాషలుగల మనుష్యులను చూచెను. సాధు సుందర్ సింగు దేశ సువార్త ప్రచారములో ఒక కుష్టరోగిని చూచెను, ఆ కుష్టరోగి ఆసుపత్రిలో బ్రతికి ఉన్నాడా? చనిపోయినాడో? లేడో! సుందరునికి తెలియదు కాని సుందరుడు అతనిని అక్కడ పరదైసులో కనుగొని, ఆసుపత్రిలోకంటే సరిగానున్నట్లు కనుగొనెను. ప్రస్తుత

కాలమందు ఉన్న మనము దైవధ్యానమందు ఉండిన ఇప్పుడు మనముకూడా (40 దినములు) ఆ కష్టములేకుండా దైవ దర్శనము పొందవచ్చును. మోషే, ఏలియాలు వరపుత్రులు గనుక 40 దినములు ఉండిరి. అయితే క్రీస్తు ప్రభువు మానవ అవతారమైపోయెను గనుక అంత కష్టము అక్కరలేదు. ఈ కాలములో ఉన్న మనము కొంచెము ధ్యానములో ఉన్న చాలును, ***కనుక ప్రభువు కనబడును, మాట్లాడును.*** దేవునియందు విశ్వసించు మానవునికి భూలోకములో మిక్కిలి భాగ్యవంతమైన సమయము ధ్యానకూటము.

దేవా! పాత నిబంధనలో నీ బిడ్డలకు ధ్యానవిద్య నేర్పినావు. అన్ని స్థలములలో కొండలలో, గుహలలో అన్నిచోట్ల నేర్పినావు సంఘములో కూడా కొందరికి నేర్పినావు. అందరు నేర్చుకొనలేదు, అందరు గాన విద్య నేర్చుకొనలేదు. అలాగే ధ్యానవిద్య లేదు అందరు ప్రార్థించగలరు, గాని ధ్యానించలేరు గాని కొందరికి ధ్యానవిద్య నేర్పించినావు. మా కాలములో Andrew Murray కు నేర్పించినావని తన పుస్తకములలో కలదు. ఈ ధ్యాన విద్యను సంఘము అంతా ఒప్పుకొనుటలేదు, కాని కొందరు ఒప్పుకొని నేర్చుకొని అనుభవించుచున్నారు. ఎవరైనా తీరుబడిగా నీ సన్నిధిలో కూర్చుంటే నీవే నేర్పించెదవు. కానీ ఎవరికి తీరుబడిలేదు కాని కొందరికి ధ్యాన విద్యపై సందేహాలు, అనుమానాలు, కష్టాలు, చిక్కులు గలవు.

బాలయోగి ధ్యానములో ఉన్నాడు. అతడు హిందువుడు అయినను మనకు (క్రైస్తవులకు) పాఠము నేర్పుచున్నాడు. క్రైస్తవులు వారికి నేర్పవలసినది వారే మాకు నేర్పుచున్నారు. బైబిలులోని ఈ

విధ్యను క్రైస్తవులంతా నేర్చుకొనవలయును. లోకమంతా చాటించవలెను కాని, ఎవరు చేస్తారు? నీవు ఇప్పుడే భూలోకమునకు (రెండవ రాకడలో) వస్తే పరలోకమునకు ఎవరు రాగలరు? నీవు కొంచెము ఆలస్యము చేస్తే ఈ పని జరుగును. అప్పుడు వారుకూడ అక్కడకు వస్తారు.

బైబిలులో ఎక్కువగా మోషే సన్నిధిలో ఉండి ధర్మశాస్త్రమంతా Dictation చేసెను. కుర్రవాడు పంతులుగారిని అడిగినట్టు మోషేగారు దేవునిని అడిగి వ్రాసికొనెను. దేవుడు తన్నుతాను తగ్గించుకొని చెప్పెను. దేవుడు పరలోకమునుండి సీనాయి కొండపైకి, అక్కడనుండి గుడారమునకు రాగా అక్కడ ఉన్న దేవుని సన్నిధికి మోషే వెళ్ళి నేర్చుకొనెను. ఆ సమయములో ఇతరులు ఎవరు వెళ్ళినా భస్మమైపోవుదురు. అంతమట్టుకు దేవుడు దిగివచ్చెను. అది చాలక క్రొత్త నిబంధన కాలములో (యేసుక్రీస్తు ప్రభువుగా) పశువుల తొట్టిలోనికి దిగివచ్చెను. అప్పుడు అందరమును చూడవచ్చును, ప్రక్కను కూర్చొనవచ్చును, అన్నీ చెప్పుకొనవచ్చును. ప్రవక్తయైన ఏలియాగారి ధ్యానకాలమున ధ్యాన విద్య ప్రయోగము ఒక్కసారేకాదు 7సార్లు జరుపగా అరచేయంతా మేఘము కనబడెను, గాన విధ్య రానంతసేపే ఏడుపు. ధ్యానవిద్య వచ్చిన తరువాత ఏడ్పు అయినా బాగుండును, ఉపయోగము ఉండును. ఆలాగే అలవాటు అయిన తరువాత పర్వాలేదు గాన ధ్యాన విద్య – విధ్యలేని విధ్య.

**నతానియేలు ధ్యానము:-**

"నీవు ఆ అంజూరపు చెట్టు క్రింద ఉన్నప్పుడే నిన్ను చూచితినని అతనితో చెప్పెను".

ఈ నతానియేలుగారు ప్రభువు శిష్యుడా? 12మందిలో అతనిపేరు లేదు. అపో॥కార్య. 1:13 బర్=కుమారుడు, తొలోమయి=తండ్రిపేరు. అనగా తోలొమయి కుమారుడు– ఇతనే నతనయేలు. ప్రభువు వలన ఎన్నిక చేయబడినవారుకాక ఆయనను వెంబడించిన శిష్యులలో ఇతడు గలడు, గనుక మర్మముగా వ్రాసెను. అందరకు తెలుసునుగదా అని లూకా తన సువార్తలో 'బర్తలోమయి' అని వ్రాసెను. యోహాను వివరముగా ఉండుటకు నతానియేలు అని సంగతి వ్రాసెను.

48వ వచనమే ధ్యానము. నతానియేలు అంజూరపు చెట్టు క్రింద ధ్యానము చేయుచుండెను. ఫిలిప్పు– నజరేతువాడైన యోసేపు కుమారుడైన యేసే మెస్సియా అని నతానియేలుతో చెప్పెను. దానినిబట్టి వారు మెస్సియా కొరకు ధ్యానము చేసిరని చెప్పవచ్చును. మోషే మొదలగు ప్రవక్తలు చెప్పిరి. ఆయనే ఈయన అని, నతానియేలు మెస్సియ్యానుగూర్చి ఫిలిప్పుద్వారా వినెను. మన సంఘములోకూడా రెండవ రాకడ ధ్యాన సమయమప్పుడు అప్పటివారికి ప్రవక్తలు లేరు, ప్రవచించేవారు లేరు గనుక మెస్సియా వచ్చి తీరవలెను అని ధ్యానించెను, రాకడ గుర్తులు అన్ని అయిపోయెను గనుక వచ్చే వేళ అయిందని అనుకొనుచుండిరి.

మత్తయి. 25. ఈ అధ్యాయములో 5గురు బుద్ధికల కన్యకలు గలరు. వీరి ధ్యానములో పెండ్లికుమారుడు (ప్రభువు) ఉన్నారు. సమయము వచ్చినప్పుడు ఎదురుచూచిన వీరే ఆ విందుకు ఆయనతో వెళ్ళిపోయారు. అలాగే ప్రభువుతో ఉన్న 12మంది శిష్యులు+నతానియేలు మొదలైనవారు వీరు పెండ్లి విందుకు పోయిరి. ఆ మొదటి అద్భుతముచూచి ఓహో! ఇంకా

ఎక్కువ చేయునని వచ్చిరి. ప్రభువు నతానియేలుతో (యోహాను 1:50) అనిన మాట 50వ వచనములో ఇంకా చూస్తావన్నది నెరవేరునని సంతోషించిరి. తన సువార్త సంచార కాలములో ఈ నతానియేలు ఇండియాకు వచ్చి అక్కడ నుండి చైనాకు వెళ్ళెనని చరిత్ర పేర్కొనుచున్నది. 48వ వచనములో ఉన్నప్పుడు నతానియేలు అలా ఎందుకు ఉన్నాడు? అవి పండుకోసే (యోహాను 1:48) కాలము. మేము మెస్సియ్యాను చూచితిమి అని శిష్యులు నతానియేలుతో చెప్పిరి, గనుక ఆ మెస్సియ్యానుగూర్చి నతానియేలుగారు ధ్యానములో ఉన్నాడని తెలిసికొనగలము. ఎందుచేత? దేవుడు ఆలాటివి మర్మముగా వ్రాయించెను. ఎందుకనగా దైవ మర్మములను 1. మన జ్ఞానమునుబట్టి తెలిసికొనవలెను. నతానియేలు ధ్యానమునకు జవాబు వచ్చెను. క్రియ జరిగెను, అది వృత్తాంత జవాబు. ఈ కాలములో ఉన్న మనకు ఆయన వచ్చును అనేది ప్రవచన జవాబు. వృత్తాంత జవాబు మనకు రాదు. ఎందుకనగా ప్రభువు ఇంకా రాలేదు. సమీప ప్రవచనము నెరవేరును అనే జవాబు మాత్రమే మనకు వచ్చును. ఈ విధమైన జవాబు 3 రకాలు. అవి

(ఎ) దూర ప్రవచన జవాబు

(బి) సమీప ప్రవచన జవాబు

(సి) వృత్తాంత జవాబు.

ఈ కథ గలిలయకు వెళ్ళు దారిలో జరిగెను. యూదయలో వారు బైలుదేరి గలిలయకు వెళ్ళుచుండగా అక్కడ ఒక అంజూరపు చెట్టు గలదు. అక్కడ ధ్యానము, వారు కానా చేరునప్పటికి (యోహా.

2:1) మూడవ దినమాయెను. రాబిన్‌సన్ అనే దొరగారు తనయొక్క పరిశోధనకై బైలుదేరి అంజూరపు చెట్టును చూచి అక్కడనుండి బైలుదేరి కానా చేరెను. సరిగ్గా మూడు దినములలో చేరెను. గనుక సువార్తికుల వ్రాతలు నిజమని తన వ్రాతలలో వ్రాసెను.

క్రీస్తుప్రభువు యూదయనుండి గలిలయకు పోవుచుండగా మధ్యలో నజరేతులో తన ఇంటికి వెళ్ళెను గాని తాళము వేసి ఉండెను. ఎందుకనగా తల్లి మరియ పెండ్లికి కానా వెళ్లెను, గనుక ఆయనకూడా కానాకు వెళ్ళిపోయెను. మరియమ్మ చెల్లి కూతురు పెండ్లి గనుక పెత్తనము మరియమ్మదేగదా! గనుక (యోహాను 2:3) 1. ద్రాక్షారసము చేయుమనెను. 2. అందరు త్రాగిన తరువాత ద్రాక్షారసము అయిపోయెను గనుక వారు ఆరుగురు గనుక ఆరు రాతిబానలు చేసెను అని ఈ వృత్తాంతములో గమనించవలసినది. (1) అంజూరపు చెట్టు (2) ధ్యానము (3) నతానియేలుగారు (4) ఉన్నప్పుడు అనగా ధ్యానములో ఉన్నప్పుడు బజారులో ఉన్నప్పుడు కాదు. పొయ్యిదగ్గరకాదు, "చెట్టుక్రింద ఉన్నప్పుడు" అని ఉన్నది. గనుక ధ్యానములో ఉన్నప్పుడే అలాగు ప్రభువు చూచును మనము చూతుము. నతానియేలు ధ్యానములో ఉన్నప్పుడు 1) ప్రభువు వెళ్లెను 2) మాట్లాడెను 3) రాబోయే సంగతులు చెప్పెను. ఆలాగు మనమును చేస్తే మనకు ఆ అనుభవము కలుగును.

నతానియేలు ధ్యానములో ఉన్నప్పుడే ప్రభువు వచ్చెను. ఆలాగే ప్రభువు ఇంకా ఒక గంటకు వచ్చుననగా ఎవరికి తెలియకుండా రాకడ విశ్వాసులు తెలియని రీతిగా కూడుకొన్నప్పుడు ప్రభువు వస్తే వెళ్ళిపోదుము.

ఉదా:- జలప్రళయము వచ్చునని ప్రభువు నోవహుతో చెప్పెను. ఆ జలప్రళయము వచ్చుటకు ఇంకా రెండు దినములుండగా నోవహు కుటుంబము 8మంది ఓడ లోపలికి వెళ్ళిరి. వారితోపాటు జంతువులు, పక్షులు వచ్చెను. వాటికి ఎవరు చెప్పారు? అవి దేవుని సృష్టి గనుక ఆయనకు లోబడి వాటంతట అవే వచ్చెను. అలాగే విశ్వాసులకు రాకడ వచ్చేటప్పుడు జరుగును. దీనినే ఇంగిత జ్ఞానము అంటారు NATURAL INTELLECT ఉదా:- వర్షము వచ్చునప్పుడు తురాగాలు (తూనీగలు) గాలిలో ఎగురును. అదే NATURAL INTELLECT. రేపు అదే జరుగును. ఇక్కడ భూమిమీద అందరూ కలసి ఉండగా పిల్లలు, బంధువులు అని అనరు (వాళ్ళు కావాలి, వీళ్ళు కావాలి అని,) కాని రాకడలో ఎత్తబడి పైకి వెళ్ళిన తరువాత రాకడలో ఎత్తబడక శ్రమలకు విడిచిపెట్టబడిన తమ కుటుంబస్తులు కావాలి అని అందురు. ప్రభువు వీరి విజ్ఞప్తి మేరకు (ప్రకటన 19:11-16) వ్రాయబడిన కాలములోని వారు ఎవరైనా రక్షించు ప్రభువా! అని అన్నవారిని ప్రభువు తెల్లగుఱ్ఱము మీద వచ్చి వారిని రక్షించును.

ప్రార్థన:- పరిశుద్ధాత్మవైన తండ్రీ! నన్ను ప్రభువుయొక్క రాకడకు సిద్ధపర్చుము ఆమేన్.

# 5. దైవసన్నిధి భాగ్యము

నిర్గ. 19:7-25; 33:11; యెష. 42:1; యోహా. 8:12; ఫిలి. 2:1,2.

**ప్రార్థన:-** నిత్యుడవైన ఓ తండ్రీ! సృష్టికర్తా మానవులందరికి కనబడి మాట్లాడుటకు చూచుచున్న ఓ తండ్రీ! నేటి దిన వర్తమానము ద్వారా నీవే మాకు కనబడి, మాతో మాటలాడుమని క్రీస్తుయేసు ద్వారా అడిగి వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

దేవుడు మనిషితో మాట్లాడేవాడైయున్నాడు. దేవుడు స్వయముగా మాట్లాడుటకు సందులేదు.

1. దేవుడు మొదట సృష్టిద్వారా మనిషితో మాట్లాడుచున్నాడు.

2. దేవుడు ఆకాశముద్వారా, భూమిద్వారా మాట్లాడుచున్నాడు.

3. బైబిలుద్వారా దేవుని మాటలు బైబిలు గ్రంథములో వ్రాయబడియున్నవి. బైబిలు పుట్టకముందు పై రెంటిద్వారా మాట్లాడుచున్నాడు. ఇంకను

4. దేవుడు జ్ఞానముద్వారా మాట్లాడుచున్నాడు.

5. దేవుడు మనస్సాక్షి ద్వారాకూడా మాట్లాడుచున్నాడు. ఏది మంచిదో చెడ్డదో దీనివలన తెలియును. సృష్టిద్వారా మాట్లాడుచు, సృష్టిని కలుగజేసినవాడను నేనే అని మాట్లాడుచున్నాడు. జ్ఞానమునుబట్టి తెలిసుకొండి. ఏది సబబుగా ఉన్నది, మంచి చేసేటప్పుడు మనస్సుకు బాగుండును. చెడుగు చేయునప్పుడు గుండె కొట్టుకొనును.

అలాగే నేటి ఆధునిక కాలమున దేవుడు యంత్రములద్వారా మాట్లాడుచున్నాడు. (మైకు, రేడియో, టి.వి. మొ॥వి) ఈ

యంత్రములు ద్వారా అనేకమందితో మాట్లాడుచుండగా నా యంత్రములు (సృష్టిలోని సమస్తమూ) వీటి ద్వారా మాట్లాడకూడదా? వీటన్నింటినిద్వారా మీరు వినుచున్నారు కాని నా స్వరము విన్నారా?

మనిషి దేవునిని లెక్కచేయుటలేదని నా ఆజ్ఞలు వ్రాస్తాను. అవి వ్రాసి ఇచ్చెయ్ అని చెప్పుచున్నారు. బైబిలు ఇచ్చాను బైబిలు చదువుకుంటే పై నాలుగు కలవు. అన్ని ఇచ్చినను మనిషి లెక్కచేయుటలేదు. బైబిలు రాకముందు దేవుని కృపను గ్రహించలేక అన్ని నష్టములు కలిగెను. అజాగ్రత్తవల్ల రెంటికి నష్టమే. పాపము చేసినందున మనస్సాక్షి సరిగా చెప్పుటలేదు. పాపము లేకపోతే సూర్యునిచూచి ఎంత మంచి వెలుగు దేవుడిచ్చెను అనునుగాని, ఇప్పుడు దేవుడు ఇంత ఎండ ఇచ్చెను. పాపము వల్ల మనిషి హృదయమువల్ల అంతా చెడుగు గనుక దేవుడు ఆనాటి తన ఎన్నిక జనాంగమైన ఇశ్రాయేలీయులను బాగుచేయుటకై మోషే పుట్టువరకు ఊరుకొని, ఆయనకు ఐగుప్తు – శత్రుదేశములోని సకల విద్యనేర్పి అక్కడనుండి పారిపోయిన వానికి కనబడి, ఆ సీనాయి కొండపై మోషే నీతో చెప్పినది 70మందికి చెప్పు వారు అందరితో చెప్పుదురు అని దేవుడు మోషేతో చెప్పగా మోషే 70 మందికి, ఆతరువాత 6 లక్షల మందికి, ఆ తరువాత పుట్టిన వారందరికి వ్రాతలద్వారా తెలియజేసెను.

మనస్సాక్షి తప్పని చెప్పితే బైబిలు చూడవలెను. ఇది వ్రాయబడినది గనుక తప్పు ఉండదు. జ్ఞానులు యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ ఉన్నాడు అని అన్నారు. జ్ఞానులు పండితులద్వారా తెలిసికొనిరి. వారు బైబిలుద్వారా తెలిసికొనిరి. అలాగే బైబిలులో సందేహములు ఉన్నవారే బైబిలును

పరీక్షించవలెను. వారికి బైబిలులో ఉన్నది నచ్చకపోతే ఈ 5 సాధనములు నమ్మనివారిని ఏమి చేయగలము. అయితే దేవుడు ఇంకొక ఉపాయము చేసెను. ఆయన లోకమునకు అన్నీ ఇచ్చెను. అప్పుడుకూడా నరుడు దేవుని మరచెను. దేవుని నమ్మని మానవుని మనస్సు ఇలాగ అనును. ఆకాశమువైపు చూచి, భూమివైపుచూచి వర్షము, మొక్కలు మొలిసినవి. వీటన్నింటిని ఆలోచించుటకు ఈ మనస్సుకు ఏమి పని? దేవుని నమ్మని ఈ మనస్సు ఈరోజు దేవుడు ఉన్నాడు, రేపు లేదు అనును. జ్ఞానము అంతే, బైబిలు అంతే, బోధకులు అంతే, నేను ఏది వినను, నా సుఖమే నా దేవుడు అనును. అయితే దేవుడు సుఖముద్వారా మాట్లాడుచున్నాడు.

ఇంకొక ఉపాయము మంచి ఎండలో కాళ్ళుకాలితే పరమాత్మా! రక్షించు అని పిలుస్తాడు అప్పుడైనా దేవుని మాట వింటాడా? మరియొకటి ఏదనగా వర్షములో తడిసి పడిశము పట్టినప్పుడు, శ్రమలద్వారా దేవుడు మాట్లాడును. సుఖములు, విద్య, బట్టలు, గాలి, నీరు, పండ్లు, తిండి, నిద్రవల్ల, అన్నిటివల్ల సుఖము. అప్పుడైన దేవుని మాటలు నచ్చలేదు గనుక శ్రమలను పంపును. శ్రమలుపకారం..... శ్రమలేహారం.... మనకు శ్రమ ఉంటేగాని దైవభక్తిరాదు. కొంతమంది సుఖములోకూడ దేవా! అందురు. లోకములోని అనేక సాధనముల ద్వారా దేవుడు లోకమంతటితో మాట్లాడుచున్నాడు. ఇంకా నరుడు వినుటలేదు. దేవుడు మానవుని తన తట్టు త్రిప్పుటకు ఇంకొక ఉపాయము కనిపెట్టెను. బైబిలు ప్రకారము మతమునంపి యూదుల చేతిలో ఉంచెను. పాపము లోకములోనికి వచ్చిన తరువాత జనులు విస్తరించిరి. ఇన్ని జనాంగములలో యూదులైనవారు కాస్త మెరుగుగా దేవుని దృష్టికి అగుపించగా, అందుచేత దైవచిత్తము జరుపుటకు దేవుడు

యూదులను పెంచెను. 400 సం॥లు ఐగుప్తు బానిసత్వము, 40 సం॥లు అరణ్య యాత్ర తరువాత పాలస్తీనాలో వారిని ఏర్పరచెను. యూదుల మతము ద్వారా దేవుడు వారితో మాట్లాడెను. యూదులకు బైబిలు ఉన్నది. ఇతరులకు అదిలేదు. ఇతరులు బైబిలు తీసికొనుటకు సిద్ధముగా లేరు. మిగతావారికి మీరు చెప్పండని దేవుడు, సృష్టి విషయాలన్నీ యూదులకు నేర్పి, మీరు వారికి చెప్పండి అన్నది ఇదే. అయితే యూదులు దేవునిని సిలువవేసిరి. భక్తులు చేసినదే గొప్ప పాపము. అందుకు యేసుక్రీస్తు ప్రభువు 12 మంది శిష్యులను ఏర్పరచుకొని రెండు నిబంధనలు ఇచ్చెను, అవి 1) పాత నిబంధన 2) క్రొత్త నిబంధన ఇవి ఆది సంఘమునకు క్రీస్తుప్రభువు ఇచ్చెను. గనుక దేవుడు అన్య మతముద్వారా బోధచేసెను. వీరు నన్ను విడిచి సృష్టిని పూజించుచున్నారు, అని యూదులద్వారాకూడా మాట్లాడెను. మీరే చెప్పండి అని బోధచేసెను. అన్యమతము- యూదులమతము - క్రైస్తవ మతము ఇప్పుడు అన్ని మతములద్వారా దేవుడు మాట్లాడుచున్నాడు. హెబ్రీ. 1:1 దేవుడు తన సొంత కుమారుని ఈలోకమునకు పంపెను. దేవుడు మానవుని కలుగజేసినది మొదలుకొని ఇప్పటివరకు ఏదో విధముగా మానవులతో మాట్లాడుచునే యున్నాడు.

రక్షణాపేక్షగల విశ్వాసులారా! నిర్గమ. 19:7-25 ఈ కథలో సీనాయి పర్వతము ఉన్నది, దానిపై ఒక శిఖరము ఉన్నది. దీని చుట్టూ ఇశ్రాయేలీయులు ఉన్నారు వీరు ఈ కొండదగ్గరకు రాకూడదు, ఏదియు రాకూడదు, మరియు మోషే మాత్రము పరలోకమునుండి వచ్చుచున్న దేవుని ఎదుర్కొనుటకు వెళ్ళవలెను. ఆ కొండపై యెహోవా అగ్నిలో దిగెను. ఆయన ప్రసన్నత భూమిపైకి దిగివచ్చు సమయమునకు ముందు పొగ, ఉరుములు, మెరుపులు,

బూరధ్వని, భూకంపము కలిగెను, ఇవి చూడగానే ఇశ్రాయేలీయులు గజగజ వణికిరి, గాని మోషే మాత్రము శిఖరము మీద ఉండెను. దూరముగానున్న ఇశ్రాయేలీయులకు భయముగాని, దేవుని సన్నిధిలో ఉన్న మోషేకు మాత్రము భయములేదు.

**దేవుని సన్నిధియొక్క గుర్తులు:-** 1.అగ్ని, 2. పొగ, 3. ఉరుములు, 4. మెరుపులు, 5. భూకంపము, 6. భూరధ్వని ఇవన్నియు సూచనలే. మోషేకు పూర్వము భక్తులు, వారి కుటుంబములున్నవి. అయితే మోషే కాలములో సంఘమున్నది గనుక తండ్రి తన సంఘముతో మాట్లాడవలెను. సంఘముచూస్తే దేవుని మాట వినుటకు సిద్ధముగాలేదు ఇందువలన సంఘము తరుపున మోషేతో మాట్లాడెను. పాత నిబంధన సంఘమునకు, రాబోవు సంఘమునకు అవసరమైన ఆజ్ఞలు మోషేతో మాట్లాడవలెను. ఈయన భూమిమీద ఉన్నంత కాలము దేవుని సన్నిధికి వెళ్ళుటకు అనగా 40 సం॥లు రాజుగారి ఇంటిలో నలిగిపోయి సిద్ధపడెను, గనుక ఇపుడు దేవునితో కొండ ఎక్కి మాట్లాడుటకు తగినవాడాయెను. అపో॥కార్య॥ 7:23. 40 సం॥లు రాజనగరమందు రాజుల కుటుంబములో బ్రతికెను. అపో॥ 7:30. 40 సం॥లు, మిద్యాను దేశములో భక్తి, జ్ఞానముతో దేవుడు సిద్ధము చేసెను. అపో॥7:36 40సం॥లు ఐగుప్తులోను, సముద్రములోను మహాద్భుత క్రియలు చేసెను.

**వింత కథ:-** 1) కొండ దిగువ, 2) దేవుని సన్నిధిలో ఉన్న మోషే 3) దిగివచ్చిన దేవుడు, ఈ చరిత్ర ఐగుప్తీయులకు తెలియదు. అట్లే విశ్వాసులైనవారు దేవుని సన్నిధికి వెళ్ళినప్పుడు వారు దైవ సన్నిధిని అనుభవించుదురు. ఆ దైవసన్నిధియొక్క మహిమ, ఇతరులు గ్రహించలేరు. మోషే భక్తి- పొద మొదలు

సీనాయి వరకు చూస్తే శిఖరమెక్కెను. మోషే మొదట అనుభవము అగ్ని పొద అనుభవము. నెబుకద్నెజరు కాలములో అగ్ని గుండములోనున్నవారు క్షేమముగా నుండిరి, కాని వారిని పడవేసినవారు చనిపోయిరి. ఇచ్చట లోకాగ్నిలో వారు ముగ్గురు నశించలేదు. దీనికి మోషేయొక్క కొండ శిఖరాగ్ని సూచనగా ఉన్నది. అగ్నిలో ఉన్న మోషే దేవునితో మాట్లాడెను గాని ఇశ్రాయేలీయులు దగ్గరకు వస్తే చనిపోవుదురు అనెను. ఇది చిత్రముగా నున్నది. ఇచ్చట మోషే సిద్ధపడ్డాడు. శిఖరము ఎక్క గలిగినంతగా సిద్ధపడెను గాని ఇశ్రాయేలీయులు అక్కడనుండుటకే సిద్ధపడిరి.

ఇట్లే రెండు గుంపులువారు సిద్ధపడిరి (మత్త. 25:1-10) గాని ఒక గుంపువారు మాత్రమే ప్రవేశించిరి. తక్కినవారు ప్రవేశింప లేదు. అట్లే విశ్వాసులును సిద్ధపడుటలో తరగతులుగానున్నారు. మోషే కొండమీద దేవుని సన్నిధిలో నున్నంతకాలము తన కన్నులతో తండ్రిని చూచెను. చెవులతో తండ్రి మాట వినెను. ఇదే సన్నిధి భాగ్యము. ఆలాగున దైవసన్నిధిలో ఉండి ప్రభువుయొక్క ముఖము చూచుచు, ఆయన మాట వినుచు ఆయన సన్నిధి భాగ్యము అనుభవించగల స్థితి ప్రభువు మనకు అనుగ్రహించునుగాక! ఆమేన్.

# 6. సన్నిధి పట్టుదల

**ఆది. 32:24-28; యోహా. 6:37; రోమా. 8:32.**

ప్రార్థన:- సన్నిధి పట్టుగల సన్నిధి పండుగ వాస్తవ్యులారా! సన్నిధిని గురించి అనేక పర్యాయములు విన్నవారలారా మీకు సన్నిధి భాగ్యము కలుగునుగాక ఆమేన్!

ఇప్పుడు ఎవరి మనస్సులో వారు తమ తప్పిదముల గురించి దేవుని అడుగుకొనండి. (ఈ సన్నిధి పండుగకు ప్రభువు అయ్యగారికి చెప్పినట్లే - క్రొత్త కోటు - షర్టు-పంచె, కండువా-సెంటు దండ ఇచ్చిరి). సన్నిధి పండుగ అనగా "దైవసన్నిధి" పండుగ అని అర్ధము. సన్నిధిని గురించి బైబిలులో అనేక స్థలములలో నున్నది. ఏ అంశము తీసికొన్ననూ ఆ అంశమును గురించి బైబిలులో సంపూర్తిగా దొరుకును. ఈ సమయమునకు అయ్యగారు శరీర బలహీనతలో ఉన్ననూ, రెండు ప్రసంగములు చేయగలనని అనుకున్నారు గాని, ప్రభువు 4 ప్రసంగములు చేయమన్నారు.

ముమ్మరముగ బోధించిన బలవం-తమ్ముగ ప్రజలను తేగలవు = ముమ్మరముగ మేల్‌చేసిన బలవంతమ్ముగ ప్రజలను తేగలవు ॥మనోవిచారము॥

1. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి వచ్చిన తర్వాత ప్రయాణములో నా సన్నిధి మీతోకూడ వచ్చును నా సన్నిధి మీతో ఉండును, మీలో ఉండును. అట్లే నీ ప్రియజనులు ఎక్కడికి ప్రయాణమై వెళ్ళుదురో నా సన్నిధి వారితో వచ్చును. దేవునియొక్క

సన్నిధి తన ప్రజలతో కలసి ప్రయాణము చేయును అని వాక్యములో గలదు. ఈ వాక్యముయొక్క అనుభవము చాలామందికి ఉండును. నిర్గమ. 3:14 నేను కొన్ని సంవత్సరముల క్రితము ఒక పట్టణము నుండి రాజమండ్రి వచ్చుచుండగా ఈ వాక్యము ప్రభువు చెప్పిరి. వాక్యార్ధము చెప్పిరి. అదేమనగా నేను నీ కూడా వచ్చుచున్నాను. నా సన్నిధి అంటే సన్నిధి. నేనే (ఆయనే మనతో కూడా ఉన్నాడు) గనుక మన ప్రయాణము ధైర్యముగా చేయవలెను.

2. దేవుని సేవలో చేయవలసిన ప్రయాణములకు గొప్ప ఆదరణ వాక్యము. 1రాజులు 17:1 వచనము అక్కడున్న ఏలియా ప్రవక్త అన్నాడు నేను ఎవరియొక్క సన్నిధిలో ఉన్నానో ఆ దేవునితోడు, అది దేవునియొక్క సన్నిధి. ఏలియా దేవుని సన్నిధిలో నిలువబడియున్నాడు అనగా ఏలియా దేవుని సన్నిధిలోనికి వచ్చాడు. **వాక్యములో దేవుని సన్నిధి మనుష్యునితో వెళ్ళినది.** ఏలియా విషయములో అదికాదు. **మనిషి దేవుని సన్నిధిలోనికి వచ్చినాడు.** సన్నిధి కూటములు ఉన్నవి. ఏలియావలె 7గురు సన్నిధిలోనికి వచ్చినారు. సన్నిధిలో ఉన్నారు. సన్నిధిలో నిలువబడి స్థిరముగా ఉన్నారు. ఏలియావలె ఈ భాగ్యము మనకు మన మిషను వారికి కలిగినది. కాని అది అందరకు కలుగవలెను. ఇది రెండవది.

3. యేసుప్రభువు చెప్పినారు మత్తయి. 18:20లో "ఏమంటే "ఎక్కడ ఇద్దరు ముగ్గురు ఎక్కడ ఉంటే అక్కడ నేను ఉన్నాను". అంటే సన్నిధిలోకి రాకముందే ఉన్నాను. సన్నిధి కూటస్తులు వస్తారు, గనుక వారు రాకముందే నేను ఉన్నాను.

ఇది క్రొత్త విషయము. మొదట దానిలో సన్నిధికూడ వెళ్ళడము, రెండవ దానిలో మనిషి సన్నిధిలోకి వెళ్ళడము, మూడవ దానిలో మనిషి రాకముందే ఆయనే ఉండడము. ఈ మూడింటికి తేడాలు మీరు మీ జీవితములో అనుభవించాలి.

4. యోహాను 6:37లో యేసుప్రభువు చెప్పినారు అదేమంటే "నాయొద్దకు వచ్చువానిని నేను ఎంతమాత్రము బైటికి త్రోసివేయను." గనుక లోకములో ఎంతమంది ఆయనయొద్దకు వస్తారో అంతమందిని అందరిని (క్రీస్తుప్రభువు) చేర్చుకుంటారు. అందుచే ఇదివరకు నేను పత్రికలో వ్రాసాను. లోకములో ఎన్ని కుటుంబములున్నవో అన్ని కుటుంబములు సన్నిధి పెట్టుకొనండి అని వ్రాసినాను. కాబట్టి లోకములో అందరు ఏ మతస్థులైనా, ఏ విశ్వాసులైననూ, బలహీనులై చెడిపోయిన సరే వారైనను, ఇష్టములేని వారైనను సరే, వస్తే త్రోసివేయను. ఏ మాటవలన నాయొద్దకు వచ్చేవానిని అందరికి కలిపి ఉమ్మడిగా చెప్పక ఒక్కొక్కరు వచ్చినా బైటికి త్రోసివేయను. ఇంతా కష్టపడి ఆ ఒక్క మనిషి నా దగ్గరకు వస్తే ఏలాగు త్రోసివేయగలను. ఇక్కడ ఉన్నవారిలో కొంతమంది ఉండవచ్చును. సన్నిధియందు మాకు నమ్మకములేదు అనే వారుండవచ్చును. వారికి వచ్చిన దర్శనములు కొన్ని నెరవేరుటలేదు. గనుక మాకు నచ్చలేదు అనుట సబబుగానే ఉన్నది. దాన్యపు గింజలో తప్ప, తాలు గింజలు ఉంటాయి, అంతమాత్రమున గట్టిగింజలు ఇంటికి తీసికొని పోకుండ ఉందుమా? ఉండముకదా! ఆలాగే 7గురికి ఒక దర్శనము నెరవేరినందున తక్కినవారికి నెరవేరవు అని ఎందుకు అర్థము తీసికొనవలెను. ప్రవచనము వెంటనే నెరవేరదు.

దేవుని ప్రవచనము నెరవేరుటకు కొంతకాలము పట్టును. ఉదా:– ఈ జాతి మొక్క మంచి రుచిగల ఫలములనిచ్చు పెద్దవృక్ష జాతిమొక్క అని ఒకరు ఒకరికి చెప్పిరి. దానికి అతడు కాయలు కాస్తే మంచి కాయలు కాయునని, ఆ...ఆసామి చెబితే అతడు ఆ జాతి మొక్కను తీసికొనివెళ్ళి తమ ప్రాంతములో పాతిపెట్టగా వెంటనే ఆ మంచి జాతిపండ్లు కాయలు కాయలేదు, ఎందుకనగా ఇంకా ఆ మొక్క ఎదగలేదు కొమ్మలు వేయలేదు. పువ్వులు, పిందెలు, కాయలు ఏర్పడలేదు. అది ఆ మొక్క ఎదగాలి, కొమ్మలు, ఆకులు వేయాలి. చెట్టైన తరువాత పువ్వులు పూయాలి, పిందెలు వేయాలి, కాయలు ఏర్పడాలి, అప్పుడు పండ్లుగా మారుటకు కొంతకాలము పడుతుంది. అలాగే తప్పుడు దర్శనములు అనేదికూడ నెరవేరును, గాని ఆలస్యమైనందున నిరాశ. *ఒకే సంగతి 7 గురికి 7 రకములుగా వచ్చును, గాని నెరవేరదు. వెంటనే నెరవేరదు గనుక నిరాశపడి, వెంటనే ఇక సన్నిధికి వెళ్ళకూడదు అని అనుకొనకూడదు. అంతేకాకుండా మీరు వెళ్ళకండి, మీరు వెళ్ళకండి అని వెళ్ళేవారిని ఆపుచేయకూడదు. బైబిలులో ఉన్న ప్రవచనములుకూడా కొన్ని వెంటనే నెరవేరలేదు. కొన్ని వెంటనే నెరవేరినవి గాని నెరవేరడము తప్పకుండా ఉండును.* సన్నిధిలో ఉన్న వారికి వచ్చేవి నెరవేరకపోతే బైటకు వెళ్ళిపోయే వారికి ఏలాగున నెరవేరును. అది అసాధ్యము. *ఇది ముఖ్యంగా ఆత్మసంబంధమైన విషయమునకు సంబంధించిన ప్రసంగము.* కాబట్టి జాగ్రత్తగా ఆలోచించండి. ఆయన నుండి వేరై మనము ఏమీ చేయలేము. యోహాను 15:5 "నాకు వేరుగా మీరేమి చేయలేరు."

నా సన్నిధి = నేను అనగా నా సన్నిధి. అనగా నేను ఇందాక చెప్పినట్లు "నా యొద్దకు వచ్చువానిని నేను ఎన్నడును త్రోసివేయను" అన్నాడు. బైటకు అనగా దేవునియొక్క సన్నిధిలేని చోటు. గనుక మీరు సన్నిధి విడిచి, సన్నిధిలేని చోటుకు వెళ్ళిన మీకేమి ప్రయోజనము, బైటకు త్రోసివేయబడుదురు అదే ప్రయోజనము. గనుక దేవుని సన్నిధికి వేరుగా వెళ్ళవద్దు. సన్నిధిలోనికి రండి. సన్నిధిలో ఎవరుంటారంటే ఎనమండుగురు ఉందురు. అంటే 7 మనుష్యులును, 8వ ఆయన క్రీస్తుప్రభువును ఉండును. 8వ ఆయన "క్రీస్తు" అనే దేవనరుడు మొత్తము అందరూ నరులే ఉందురు. అది అయ్యగారి లెక్క. గాని ఆదివారమునాడు మధ్యాహ్నము సన్నిధి కూటములో 70మంది, 80మంది వస్తారు. 7గురేకాదు. ప్రతిరోజు 8మంది 1గంట వరకు సన్నిధికి ఆ 7 గురు కాక ఇంకా ఇంకా కొంతమంది వస్తారు. వారిలో మీరుకూడ ఉండండి. అంతేకాని సన్నిధికి వేరైయుండవద్దు, ఉంటే ఎప్పటికైనా అపాయమే. సన్నిధికి వస్తే ఎప్పటికైనా మేలే. వాగ్ధానము ఆలాగున ఉన్నది. సమయము, వీలు లేకపోతే మీకు సౌఖ్యముగా (అనారోగ్యము ఉంటే) లేకపోతే, రాకపోవచ్చును గాని ***మనస్సులో సన్నిధి ఉండవలెను. మనస్సులో ఎవరంతట వారే సన్నిధి చేయవలెను.***

5. నిర్గమ 3లో యెహోవా పొదలో మోషేతో చెప్పినాడు. "ఉన్నవాడు" అనుపేరు చెప్పినాడు. ఉన్నవాడు ఉన్నవాడే *Absent* కాడు. గనుక సన్నిధి పెట్టుకొనవలెనంటే ఎక్కడబడితే అక్కడే ఉన్నాడు. ప్రస్తుతము సంఘాలలోనికి సన్నిధి వచ్చినది. సన్నిధిలో ప్రభువు క్రొత్త సంగతులు చెప్పుచున్నారు. 40 ఏండ్ల

నుండి సన్నిధి పెట్టుకోమన్న లెక్కచేయక 56 సం॥ల నుండి పెట్టి సాగించుచున్నారు. వారు యేసుప్రభువు చెప్పిన సంస్కార ప్రసంగాలు, రాకడ ప్రసంగాలు, ఇతర ప్రసంగారు వ్రాసిన పుస్తకాలువేసిరి, అవి లెక్కకు 30కంటే ఎక్కువ ఉన్నవి. కాబట్టి మీరు స్థాపిస్తే మీకు ఆ 30 ప్రసంగాలు అయినా వస్తాయి. గనుక మీకు రోజు అదే పని. పెంతెకొస్తు అయిపోయినది గనుక ఒకమాట, సన్నిధి సంగతి మీకు బోధపడిన పడకపోయిన ఇష్టమున్న లేకపోయిన, నచ్చినా నచ్చకపోయినా ఇంటిలో పెట్టుకొనండి. అది సన్నిధి అని తెలుసుకొంటారు. పెట్టనిదే రానిదే ఏలాగు తెలుసుకుంటారు. ఈ ఉపన్యాసభాగ్యము మీకందరకు కలుగునుగాక. ఆమేన్.

(ప్రభువు అయ్యగారికి ఒకటి చెప్పిరి. ఏమనగా ఇక్కడుండేవారు సన్నిధిలో చెప్పబడేవి వారి ఊహలు, దేవుడు చెప్పేవి అని తెలుసుకొనవలెను. అట్లు ఉంటే మీరందరు కలిసి ఆ 7గురిని నిలువబెట్టి మీ ఇష్టం వచ్చిన ప్రశ్నవేయండి చెప్పివేయుదురు.)

# 7. త్రిత్వ సన్నిధి

**ఆది. 1:26; మత్త. 3:13-17; 1యోహాను 5:5-7.**

ప్రార్థన:- తండ్రి, కుమార, పరిశుద్ధాత్మగా బైలుపడిన త్రియేకదేవా! సర్వకాలములయందు ఏకరీతిగాయుండు ప్రభువా! మర్మమైన నీ మహత్యము నిమిత్తము నీకు ప్రణుతులు, నేటి వర్తమానము ద్వారా, నీ త్రిత్వ ఏక కార్యములను బయలు పరచుమని క్రీస్తుప్రభువు ద్వారా వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

**కీర్తన:- దైవాత్మ రమ్ము.**

ఈ రోజులలో బైబిలులోని ఒక గొప్ప విషయమును గురించి అనేకులకు సందేహమున్నది. అదేమంటే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ఈ ముగ్గురు ఎట్లు ఒక్కరైయుండగలరు, అలాగే ముగ్గురు ఒక్కరైయుండగలరు? అనే ప్రశ్న వస్తుంది. ఈ ప్రశ్న మనకు మర్మము. డాక్టర్. మార్టిన్ లూథరుగారి ప్రియ స్నేహితులు ఫిలిప్పు మిలాంగ్టన్‌గారు గొప్ప వేదాంతి. లూథరుగారు దిద్దుబాటు చేయువారు. అయితే మిలాంగ్టన్ బైబిలు బాగా తెలిసిన వేదాంతి. బైబిలు నేర్చుకొనేటందుకు అన్ని దేశములునుండి ఆయన దగ్గరకు వచ్చేవారు. అయితే ఆయన సహితము ఒక్క మాట అన్నారు. త్రిత్వ విషయము నాకు బోధపడలేదు నేనిప్పుడు చనిపోవుచున్నాను. దాన్నిగూర్చి అక్కడకు వెళ్లిన తర్వాత ఏలాగు ఒక్కరు ముగ్గురు అయినారో, ముగ్గురు ఒక్కరో అక్కడ తెలుసుకుంటాను. గనుక ఆయనకే త్రిత్వమర్మము తెలియనప్పుడు మనకు ఏలాగు తెలియును. తెల్లటి

అన్నము తింటున్నాము, రంగులేని నీరు త్రాగుచున్నాము. ఆ రెంటివల్ల ఎర్రని రక్తము ఏలాగు వస్తుందో ఎవరికి తెలుసు? దేవుని విషయములలో ఇది ఒక్కటేకాదు, లక్ష మర్మములున్నవిగాని ఈ ఒక్క మర్మమే పట్టుకుంటారు.

వాదము కొరకు మనకు ఏది తెలియనప్పుడు నేను చెప్పేది ఏమంటే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ ఈ ముగ్గురిలో ఒకరిపేరు మాత్రమే బైబిలులో ఎక్కడ ఉన్నదో అక్కడ ఆ తక్కిన ఇద్దరు ఉన్నారు అని గ్రహించుకొనవలెను. రెండవ ఆయనపేరు ఎక్కడ ఉన్నదో తక్కిన ఇద్దరుకూడ అక్కడ ఉన్నారు గ్రహించవలెను. అట్లే మూడవ ఆయన పేరు ఎక్కడ ఉన్నదో అక్కడే తక్కిన ఇద్దరు ఉన్నారు. "నాయొద్దకు వచ్చిన వానిని నేను ఏ మాత్రము త్రోసివేయనన్నారు" ఆయన 2వ ఆయన, అయినప్పటికిని అచ్చటనే తక్కిన ఇద్దరు ఉన్నారు. గనుక మనము క్రీస్తుయొక్క సన్నిధిలో ఉన్నామంటే ఆ ఒక్కరి సన్నిధిలోనేకాక తక్కిన ఇద్దరి సన్నిధిలోనూ ఉన్నాము అన్నమాట, ఈ ముగ్గురు కలిగి ఉన్నదే త్రిత్వము.

గుంటూరు సన్నిధి కూటమునకు తరచుగా ప్రభువు వచ్చి కనబడి మాట్లాడుచున్నారు. అప్పుడు వారు ఈ విషయములను అయ్యగారికి చెప్పుచున్నారు. దైవప్రత్యక్షత వచ్చిన ఆ సమయములోనే తక్కిన ఇద్దరుకూడా అక్కడ ఉన్నారు గాని వీరికి కనబడలేదు. అప్పటికి బహిరంగ ప్రత్యక్షతగలవారు ప్రభువు ఒక్కరే ఉదయము నేను చెప్పినట్టు నా సన్నిధి మీతోకూడ వచ్చును అని తండ్రియైన దేవుడు ("యెహోవా") చెప్పినారుగాని అది ఆయన ఒక్కరి సన్నిధేకాదు, ముగ్గురి సన్నిధైయున్నది కాని అప్పుడు

వారికి బైలుపడలేదు అది ఇప్పుడు మనకు బైలుపడినది. క్రొత్త నిబంధనలో బైలుపడినది. అయితే అక్కడ ముగ్గురు ఒక్కరైయున్నారు. ఆ ముగ్గురి సన్నిధిని సీనాయి కొండమీద దేవుడు రాతిపలకలమీద వ్రాసాడని ఉన్నది. అయితే యేసుప్రభువు అప్పుడు అక్కడ ఉన్నాడా? అనే ప్రశ్న అయ్యగారి సన్నిధి కూటములో వచ్చింది. అప్పుడు క్రీస్తు ప్రభువు జవాబిచ్చారు. అప్పుడు నేనుకూడా ఉన్నానని చెప్పారు. అప్పుడు మనకు సంతోషము, ఆశ్చర్యము కలిగింది. అది బైబిలులో కలదా? అది క్రొత్త నిబంధనలో బైలుపడినది. పాత నిబంధనలో దేవుని కలిగిన పేర్లలో *ఎ) యెహోవా దేవుడు నా సన్నిధి, బి) ఉన్నాను, సి) ఉండువాడను, అనేవాడను, తండ్రీ!* ఇవన్నియు కాకుండా ముగ్గురు కలసి ఉన్నట్టు జ్ఞాపకముంచుకొనండి. దేవునికిగల ఈ 5పేర్లును పాత నిబంధనలో దొరికినవి, గనుక ముగ్గురు కలసి ఉన్నప్పుడు జరిగిన కథ క్రొత్త నిబంధనలోనికి వచ్చినప్పుడు అక్కడ ముగ్గురు వేర్వేరుగా కనబడినట్టు వ్రాయబడినది.

ఆది. 1:1లో దేవుడు అనేమాట ఉన్నది. యెహోవా అనిలేదు. తక్కిన పేర్లు లేవు ఎందుకనగా అప్పటికి ఇంకా దేవుడు ముగ్గురుగా బైలుపడలేదు. అందుచేతనే దేవుడు ఆకాశమును, భూమిని కలుగజేసినాడు అని ఉన్నది. మనకు ఆలాగున ఉండకూడదు. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ వీరు కలసి ఆకాశమును, భూమిని కలుగజేసినారు అని వ్రాయబడి ఉంటే మనకు సంతుష్టి. ఎందుకంటే మన చేతిలో క్రొత్త నిబంధన ఉన్నది. ఆదికాండము 1వ అధ్యాయములో దేవుని పేరు

ఉన్నప్పుడు అక్కడ దేవుని సన్నిధి ఉన్నది. ఆ సన్నిధి సృష్టిని కలుగజేసెను. అక్కడనుండి బేత్లెహేము వరకు 4వేల ఏండ్ల వరకు ఆ ముగ్గురు ఏకముగానే ఒక్కరుగానే వచ్చినట్టు కనబడుచున్నది. అక్కడనుండి ముగ్గురుగా కనబడుచున్నారు. మరియు యెహోవా అనుమాట పాత నిబంధనలోనే ఉన్నది. ఆ పేరే దేవుని సన్నిధి. ఆ తరువాత నిర్గమ 33:14లో 'దేవుని సన్నిధి' ఉన్నది. అక్కడను ముగ్గురు ఉన్నారు. పొదలో మోషేతో నాపేరు 'ఉన్నవాడను, అనువాడను' అని చెప్పినారు. అలాగు చెప్పినప్పుడు ముగ్గురు ఉన్నారు. *5వది* ఆశ్చర్యము. పాత నిబంధనలో తండ్రి అనేపేరు ఎక్కడా లేదు. గనుక దేవునికి తండ్రి అనే బిరుదు ఉన్నది. ఎందుకంటే దేవుడు సృష్టికర్తయై ఉన్నాడు గనుక 1దిన. 29:10లో దావీదు ప్రార్థన చేసెను. ఆ *ప్రార్థనలో దేవునిని తండ్రీ అని అన్నాడు. ఆ మాటనే క్రొత్త నిబంధన మాటగాని ఆయనకు ఇక్కడకి ఎలాగు దొరికింది? ఎలాగు బైలుపడింది. ఎలాగు అందినది? ఆయన ఒక్కడే తండ్రి అని అన్నట్టున్నది. పాత నిబంధనలో ఎవరు అన్నట్టులేదు.*

ఇప్పుడు క్రొత్త నిబంధనలోనికి వస్తాము. పై 5 సందర్భాలలోదేవుని సన్నిధి ఉన్నది. సన్నిధి కూటము లేకపోవచ్చును. గాని సన్నిధి ఉన్నది. అది ఇప్పుడు మనము కూటము క్రింద పెట్టుకొనుచున్నాము. 1రాజు. 17:1వ వచనములో ఏలియా 'నేను ఇప్పుడు దేవుని సన్నిధిలో ఉన్నాను' అని చెప్పెను. గనుక ఆయన ఒక్కడే ఆయన సన్నిధిలో ఉన్నాడు. సీనాయి కొండమీద మోషే ఒక్కడే ఉన్నాడు. 1దినవృత్తాంతములో దావీదు ఒక్కడే ఉన్నాడు. సీనాయి

పర్వతముపై పొద దగ్గర మోషే ఒక్కడే ఉన్నాడు. వారు ఆ సన్నిధి భాగ్యమును చెడగొట్టుకొనలేదు. మనము ఇక్కడ పది మందిమి చేరాము గనుక ఒక్కొకప్పుడు ఒకప్పుడు దేవునిపై ఉన్న మన ఏకాగ్రతను చెడగొట్టుకొను చున్నాము, ఒకొక్కప్పుడు నిలువబెట్టుకొనుచున్నాము. 10 తలలు చేర్చుచున్నాము (ఏకాత్మ, ఏకసాధన) లేనివారము గనుక ఎక్కువగా చెడిపోవుచున్నాము. గాన జాగ్రత్తగా ఉన్న యెడల మన సన్నిధి చెడదు.

క్రొత్త నిబంధనలో తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ మొట్టమొదట ఎక్కడ బైలుపడ్డారంటే ప్రభుని బాప్తిస్మ సమయములో తండ్రి పైన ఉన్నారు, కుమారుడు నీళ్లలో ఉన్నాడు, పరిశుద్ధాత్మ పావురమువలె దిగినది. అక్కడ ముగ్గురును ఉన్నారా లేదా? అక్కడ ముగ్గురైయున్న ఆయన సన్నిధి ఉన్నది. అయితే పాత నిబంధనలో ఆ ముగ్గురుఒక్కరైయున్న ఆయన సన్నిధి ఉన్నది. తరువాత ఇంకొకటి కలదు. అదేమంటే తండ్రి పైనుండి, (పెంతెకొస్తునాడు) కుమారుడు పైనుండి ఆత్మను పంపినారు. అది ముగ్గురు వేరుగానున్న దైవసన్నిధి. 'మీరు వెళ్లి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామమున బాప్తిస్మము ఇవ్వమని ప్రభువు చెప్పెను' మత్త. 28:19. అక్కడ ముగ్గురును వేర్వేరుగానున్న దైవసన్నిధి. గనుక బాప్తిస్మము సమయములో ముగ్గురు ఉంటారు. పౌలు క్రొత్త నిబంధన పత్రికలలో ఏమి వ్రాసాడంటే తండ్రియొక్క ప్రేమ, కుమారునియొక్క కృప, పరిశుద్ధాత్మయొక్క సహవాసము మీకు తోడైయుండునుగాక 2 కొరింథి. 13:14. అనెను. ఇక్కడ ముగ్గురు వేరువేరుగా కనబడు చున్నారు. గనుక మనము ముగ్గురిలో ఎవరిపేరు ఎత్తినా ముగ్గురియొక్క సన్నిధి మనయొద్ద ఉన్నది.

త్రిత్వ దేవుడు దేవా అయియున్నాడు. అదేమనగా ఆదికాండము 1:1లో ఉన్నది. ఆయన 22వ దా॥కీర్తనలో దేవా..దేవా అన్నాడు. అదైన తరువాత మనము ఎప్పుడు ప్రార్థన చేసిన అక్కడ త్రిత్వ సన్నిధి ఉన్నది. ఎవరిపేరు ఎత్తినా సరే చిక్కులేదు. మనమీలోకములో జీవించినంతకాలము ఇశ్రాయేలీయులతోకూడా దేవుని సన్నిధి వెళ్ళినట్లు మనతోకూడ మన జీవితము అంతమువరకు మనతో ఉండును. కాని ఈలోకములో దైవసన్నిధి అనుభవించేవారు దైవసన్నిధి కూటములు జరుపుకునేవారు వారి నిరీక్షణ ఏమి? దైవసన్నిధి మనతోకూడ పరలోకము వస్తుందని వారికూడ సన్నిధి వెళ్లినట్లు మనతోకూడ పరలోకమునకు రాకపోతే ఇక్కడి సన్నిధి కూటములవల్ల మనకేమి ప్రయోజనము. ఈ సంగతి క్రొత్త నిబంధన దాటిన తరువాత 2వేల సంవత్సరములకు బైబిలుమిషనుకు తండ్రి బైలుపర్చినారు.

1. పాతనిబంధన 2.క్రొత్త నిబంధన 3. సంఘకాలము 4. సన్నిధి. మొదటిసారి ఉన్న దైవ సన్నిధి సంఘకాలముయొక్క చివరి కాలములో బైబిలు మిషనుద్వారా సన్నిధికూటాలు బైలుపడినవి. అదివరకు సన్నిధి మూడు సమయములలోనే బైలుపడినది గాని ఇంకను బైలుపడును. పాత నిబంధన, క్రొత్త నిబంధన సంఘకాలములో బైలుపడినదే సంఘకాలముయొక్క చివరి కాలములో ఇక సంఘముండదు. బైబిలు మిషను వచ్చినది గనుక సంఘముండదు ఇది ఆఖరు కాలము. అనేక పర్యాయములు ప్రభువు చెప్పుచున్నారు. ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను, త్వరగా సిద్ధపడండి నేనువస్తే ఎక్కువసేపు

ఉండను. ఒక రెప్పపాటు కాలమే ఉంటాను. ఆ రెప్పపాటులో మీరు తయారుకాలేరు గనుకనే సిద్ధపడండని ఇప్పుడు చెప్పుచున్నాను. ఈ సంగతి నేను ఇదివరకు నా పత్రికలలో చాలా పర్యాయములు వ్రాసినాను గాని ఎవరు లెక్కచేయుటలేదు. ప్రభువు మా కూటములలో చాలా కాలము క్రిందట ఒక మాట చెప్పినారు. అది నమ్మటానికి వీలులేదుగాని మేము నమ్ముచున్నాము. ఏమన్నారంటే బిడ్డలారా! నేను చెప్పుమాటలన్ని మీరు చెప్పిన తోడనే మీ నోట్స్‌లలో వ్రాసికొని మళ్లీ ఏమి చెప్పుతానని నావంక చూస్తున్నారుగాని మోషే ఆలాగు చేయలేదు. మాటిమాటికి ప్రభువా మళ్లీ చెప్పు వ్రాసికోలేదు, వ్రాయలేకపోవుచున్నాను, మళ్లీ చెప్పు...మళ్లీచెప్పు అని మాటిమాటికి గుడారములో అడిగినాడు. రాతిమీద ఎవరు త్వరగా వ్రాయలేరు అది మోషే కథ. గుడారములో మోషేకు నేను డిక్టేట్ చెప్పి వ్రాయించినాను. ఒక మనిషితో ఇంకొక మనిషి ఏ ప్రకారముగా మాట్లాడునో అట్లే దేవుడు మోషేతో మాట్లాడినాడు, దావీదుతో మాట్లాడినాడు, ప్రవక్తలందరితో మాట్లాడినాడు. అర్హత కలిగిన ప్రవక్తలతోనేగాక, అర్హతలేని అనగా చిన్న చిన్న ప్రవక్తలతో కూడా మాట్లాడినాడు. ఇప్పుడు అలాగే మాట్లాడుచున్నాడు. అదే మనకు వచ్చినది. సన్నిధిలో మాట్లాడుచున్నాడు గనుక చెడగొట్టుకొనవద్దు. ఇప్పుడు అయ్యగారితో మాట్లాడుచున్నాడు. అలాగే పల్లెటూరిలో ఎక్కడా ఒక గుడిసెలో అర్హతలేనివారితో ప్రభువు మాట్లాడుచున్నారు. వారు అయ్యగారికి ఒక ఉత్తరము వ్రాయుచున్నారు. అయ్యగారు ఆశ్చర్యపడుచున్నారు. ఈ సంగతి ఇదివరకే తెలుసునుగాని మనము మామూలు ప్రార్థన చేసినా అనగా మనకు అత్యధిక

అర్హతలు లేకపోయినా మనము ప్రార్థన చేస్తే వినడానికి ఆయన సిద్ధముగా ఉన్నారు. మనము ఏదైనా సైతాను చిక్కులలో, *శోధనలలో పడిపోయినా దేవదూతలు వెళ్లిపోవచ్చు, పరిశుద్ధాత్మ వెళ్లిపోవచ్చు, సన్నిధి మాత్రము వెళ్లిపోదు. మనిషిని ఆయన కలుగజేసినాడు గనుక ఈ సంగతి బైబిలులో నాకు దొరకలేదుగాని ప్రభువు స్వయముగా మాకూటములో* చెప్పినారు. హెబ్రీ భాషలో నిన్ను ఎడబాయను, నశించిన దానికి వెదకి రక్షించుటకు వచ్చాను అన్నాక దేవుడు, దేవుని సన్నిధి ఎడబాయదు అని తెలియును. మనిషి ఎడబాయగలడు. అంటే దేవుని కంటే మనిషి చాలా గడుసువాడు. అటువంటి ఈ శక్తిగల మనిషికి ఎవడు చెప్తుతాడు? ఎంత చెప్పినా వినడు! అపనమ్మిక, అజ్ఞానము ఎంత చెప్పినా తప్పు అర్థము చేసికొనును. (అపనమ్మిక, అజ్ఞానము) అను ఈ రెండు కష్టపడి (2 లక్షణాలు) సైతాను తరుపున మనిషిలో ఉండి పనిచేయును.

దేవుడు సర్వవ్యాపి గనుక అన్ని స్థలములలో ఉన్నాడు. మాకు దేవుడు మరియొక క్రొత్త సంగతి కొన్ని ఏండ్ల క్రిందట బైలుపర్చినాడు. ఉన్నది ఉన్నట్టు చెప్పివేస్తున్నాను. సంఘముకూడా ఉన్నది. ఈ సన్నిధి కూటాలు ఆ సన్నిధి దగ్గరకు వెళ్లును ఇక్కడ ఉండవు. ప్రభువు ఏమి చెప్పారంటే- తండ్రి సృష్టికర్త గనుక ప్రతి మొక్క, ప్రతి జీవి దగ్గర తండ్రి ఉండును, లేని ఎడల అవి భస్మమై పోవును ఈ విషయము మీరు నమ్ముచున్నారా? ఉదా:- ఒక చెట్టు దగ్గరకు ఒక కుర్రవానిని తీసికొనిపోయి అబ్బాయి ఈ చెట్టులో దేవుడు ఉన్నాడంటే నమ్మడు. దేవుడు జీవమై యున్నాడు గనుక ఆ చెట్టులో

జీవమున్నది, గనుక ఆయన ఉన్నాడు అని స్పష్టముగా చెప్పనక్కరలేదు, గనుక దేవుని సన్నిధి నా దగ్గర ఉన్నది. అని అనుకుంటే దేవునికి భయపడ నక్కరలేదు. నాకు (అయ్యగారికి) *నీళ్లు త్రాగేటప్పుడు భుజించేటప్పుడు, నిద్రించేటప్పుడు, మెళకువ వచ్చినప్పుడు దేవుని తలంచుకొనుట నా వాడుక. గనుక ఈ* వాడుక మీకు ఉండవచ్చును ఉంటుంది. ఆ తలంపు ఎప్పుడున్నదో  అపుడే సన్నిధికూడా ఉన్నది. పాట: యేసూ నీతలపే...ఎంతోహాయి. ఆ తలంపు ఎప్పుడున్నదో సన్నిధి అక్కడే ఉన్నది. మన నిరీక్షణ ఏమి? సన్నిధిలో ఏ కళంకము లేకుండా *ఉంటే పరిశుద్ధ దూతలు, పరిశుద్ధులు ఉంటారు గనుక ఆ భాగ్యము మీకు కావలెనంటే ప్రతి ఇంటిలో సన్నిధి* కూటము పెట్టుకొనండి. *మీ పొరుగువారికి వారి చెవులలోకూడా ఊదండి. 100 సంవత్సరముల క్రిందట కట్టిన పాట* "ఉన్నపాటున వచ్చుచున్నాను" చౌదరి పురుషోత్తముగారు పాట కట్టినప్పుడు అందరికి తెలుసు. ఈ కీర్తనలో సన్నిధి మాట కలదు. 100 సంవత్సరముల క్రితము కట్టిన కీర్తన. పురుషోత్తము చౌదరి గారికి సన్నిధి కథ తెలిసినది. అందరకు తెలుసునుగాని ఎవరు లెక్కచేయుటలేదు. ఈ నోట్సు చాటించండి.  ఇతరుల చెవిలో వేయండి. ఈ భాగ్యము అందరకు కలుగునుగాక! ఆమేన్.

# 8. పరిశుద్ధుల - దైవ సన్నిధి

**దాని. 9:1-27, యోహా. 21:20-23; 2పేతు. 1:20-21.**

ప్రభుయేసుయొక్క రెండవ రాకడయొక్క సమీప కాలములో నివసించుచున్న ప్రియులారా! మీకందరకు రాకడ మహిమలో పాలు కలుగునుగాక! ఆమేన్.

నేటి ప్రసంగ వాక్యమేమనగా యేసుప్రభువు యోహానును ఎట్లు సన్నిధిలోనికి నడిపించి, ఎట్లు వాడుకొనెనో అదే ప్రసంగాంశము. మోషే సీనాయి కొండమీద దేవుని సన్నిధిలో ఉన్నాడు. ఆ సన్నిధిలో ఉన్న దాని ఫలితముగా మోషేగారు ఆదికాండము, నిర్గమకాండము, లేవీకాండము, సంఖ్యాకాండము, ద్వితియోపదేశ కాండములు ఈ ఐదు పుస్తకములు సన్నిధి ఫలితముగా వ్రాసెను.

రెండవ సంగతి:- యెషయా, యెహెజ్కేలు, దానియేలు మొదలగు ప్రవక్తలందరు ఆ గ్రంథములు వ్రాయుటకు మూలము సన్నిధే. బైబిలులోని మిగిలిన పుస్తకములు వ్రాసినవారు సన్నిధిలో ఉండుటను బట్టియే వ్రాయగలిగిరి. పాత నిబంధన గ్రంథములను, సన్నిధిలో ఉండగా దేవుడు చెప్పగా వ్రాయబడిన గ్రంధాలు, గనుక నేటి ఈ దినాలలో సన్నిధి కూటాలు పెట్టుకొనేవారు, భక్తులైన వారివలె 1) క్రొత్త 2) గొప్ప పనులు చేయగలరు. దేవుడు చెప్పిన పని సంపూర్తిగా చేయవలెను, విసుగుకొనకూడదు. దేవుడు 23 సం॥లు యిర్మీయాతో మాట్లాడెను, తరువాత మాట్లాడుట మానెను. దేవుడు ఆయన ద్వారా వ్రాయించవలసిన 1) వ్రాత 2) సేవ ముగింపైనది గాన మాట్లాడుట మానెను. అలాగే ఈ కాలములోను అట్టి పనే తప్పక

జరుగును. త్వరత్వరగా దేవుని సేవ చేయవలెను. ఎందుకనగా ప్రభువు త్వరగా వస్తున్నానని చెప్పుచున్నాడు గనుక సేవ చేయాలి. ఎలాగు సేవ చేయాలి?

**దైవసేవ చేయు పద్ధతి:-**

1. సన్నిధిలో ఉండుటవలన 2. ఇతరులకు వాక్యము చెప్పుట ద్వారా 3) దైవ విషయములు వ్రాసి వెల్లడి చేయుటద్వారా 4. తాను *బోధించిన ప్రకారము నడిచి చూపుటద్వారా మనము ప్రభువును మహిమ పరచవలెను.* **ఈ నాలుగు కలిపితే సేవ అయినది.** మనలో ఈ నాల్గింటిలో దేనిలో లోటున్నదో సరిచూచుకొని వాటి ప్రకారము సేవ చేయాలి అలాగు చేయకపోతే (1) మనకు (2) ఇతరులకు మేలు లేదు.

మోషే గొప్ప దర్శనవరము కలవాడు. ఆయన తర్వాతి కాలములో వచ్చినవారు ఆయనకంటే గొప్ప దర్శన వరము కలవారు. 12మంది శిష్యులు క్రీస్తుప్రభువుని బాహాటముగా చూచిరి. 1) గొప్ప ప్రత్యక్షత 2) ప్రభువుతో గొప్ప దర్శనము 3) గొప్ప సన్నిధి అనగా ప్రభుని సన్నిధిలో ఉండుట. 1. ప్రభువుతో ఉన్నారు 2. ప్రయాణము చేసిరి. 3. ప్రభువుతో భుజించి 4. యేసుతో ఉండి ఉపన్యాసములు చేసిరి. మోషేయు, మిగతా ప్రవక్తలు సన్నిధిలో మౌనముగా ఉండిన తరువాత సేవ చేసిరి. 12మంది అట్లుగాక ప్రభువుతో కలసిమెలసి ఉండి సేవ చేసిరి. యెరూషలేములో ఆయనతోనే ఉండిరి అదే సన్నిధి. బేతనియలో ఆయనతో కలసి భోజనము చేసిరి అదే సన్నిధి. బేతనియ నుండి గలిలయకు వెళ్ళిరి ఆ ప్రయాణమే దేవునియొక్క సన్నిధి. గనుక 12 మంది శిష్యులది ఒక విధమైన సన్నిధి.

**బైబిలులోని సన్నిధి ప్రత్యక్షతలు:-**

1. మోషే సన్నిధి 2. ప్రవక్తల సన్నిధి 3. 12 మంది శిష్యుల సన్నిధి. కానీ వీటన్నిటిలోకెల్ల 1) యోహాను సన్నిధి. జీవితములో అందరిని మించిన ప్రత్యక్షత. ఎందుచేతననగా ప్రకటనను వ్రాసినందున మించిపోయినది. ఈ కాలమందు సన్నిధి కూటాలు పెట్టుకొనేవారు 1) దర్శనాలు, 2) ప్రత్యక్షత గలవారై క్రమముగా ప్రకటన వంటి వ్రాతలు వ్రాయవలసియున్నది. ఇది చాలా కష్టము. యోహాను, యోహాను సువార్తలో 1) సంపూర్ణ ప్రత్యక్షత 2) దైవత్మము ఉన్నది. మత్తయి, మార్కు, లూకాలోను యున్నది. యోహాను సువార్తను మించి, ప్రకటన గ్రంథములో ఇంకా ఎక్కువగా ఉన్నది. యోహాను 20 అధ్యాయములుగల సువార్త వ్రాసెను. ప్రభువుకు నేను చేయవలసిన సేవ అయినదని కలము క్రిందపెట్టి 21 అధ్యాయములు వ్రాసి, ఇక నేను వ్రాయలేను ఇంకా వ్రాయవలసినది చాలా ఉన్నది అవన్నియు వ్రాస్తే నా గ్రంథాలకు భూలోకము పట్టదని కలము క్రింద పెట్టిరి.

**దైవసన్నిధి సహవాసమునకు ప్రభువు యోహానును ఏర్పాటు చేసికొనుట:-**

యోహాను. 21:22వ వచనములో 'యేసు- నేను వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమి? నీవు నన్ను వెంబడించుమని' పేతురుతో అనిన మాటలను ఇతరులు అర్థము చేసికొనుటనుబట్టి (అనగా ఆ శిష్యుడు (యోహానుగారు) ప్రభువు రెండవ రాకడలో వచ్చేవరకు మరణము లేకుండా ఉండును). ప్రభువు నవ్వుకొని నేను యోహానుతో చేయించవలసిన పని చాలా

ఉన్నది అని, 'నేను వచ్చేవరకు యోహాను ఉండాలి' అని అన్నారు ఆ మాటకు అర్థము (అయ్యగారి అభిప్రాయము) యోహానుగారు సజీవుడై రాకడవరకు ఉండవలెనని కాదు, పత్మసు లంకలో ఉన్నప్పుడు ప్రకటన వ్రాయించుటకు అని అర్థమిచ్చునట్లుగా నేను వచ్చేవరకు అని అన్నారు. ఈ మాట శిష్యులకుగాని, తరువాత వచ్చినవారికిగాని గ్రహింపుకాలేదు. సంఘకాలమునాటి బైబిలు చారిత్రక అంశాల ననుసరించి అపోస్తలుల కార్యములు *వ్రాయబడెను ముందు పత్రికలు వ్రాయబడెను. ఆ తరువాత* సువార్తలు వ్రాయబడెను కలము యోహాను క్రిందపెట్టగా ప్రభువువచ్చి నేను బలమిచ్చి నేను వ్రాయించాలి, బలము రావాలంటే నా సన్నిధిలోనికి రమ్మని ప్రేరేపణ ఇచ్చి యోహానును నడిపించెను.

ఐగుప్తు దేశములో యోసేపు తన సహోదరులతో మీరు నన్ను వర్తకులైన ఇష్మాయేలీయులకు అమ్మి ఐగుప్తుకు పంపినామని మీరనుకుంటున్నారు. మీరుకాదు నాకు, మీకు తెలియకుండా యెహోవా నడిపించెనని చెప్పెను. అట్లే ప్రకటన వ్రాయించుటకు పత్మసు లంకకు యోహానును దైవ సన్నిధికి ప్రకటన వ్రాయించుటకు నడిపించెను. ఆయన ఈలోకరీత్యా ఎంత ముసలివాడైన సేవ మానలేదు. మనవారు రిటైర్డ్ అవగానే పని మానివేస్తారు. కాని యోహాను మానలేదు. ఈ ముసలాయనను ఎత్తికొనిపోయి కూటములో పెట్టగా గుడిలో ప్రసంగముచేసిరి. ఈ వృద్ధునికంటే గుడిలోని వారు చిన్నవారు గనుక పిల్లలారా అని అన్నాడు గాని వృద్ధులారా అని అనలేదు.

యోహాను ఒకప్పుడు 12 మందిలో చిన్నవాడు, వారందరు చనిపోగా యోహానే దేవుని సువార్త పనిమీద మిగిలెను. ప్రకటన వ్రాయాలంటే ఆదికాండము మొదలు క్రొత్త నిబంధనలో చివరి పత్రికైన యూదా పత్రిక వరకును సంగతి యావత్తు నెరవేరే ఒక పుస్తకము, బైబిలు గ్రంథములో చివరికి యోహానే ఆ పుస్తకము వ్రాయాలి. చిన్నవాడును ఇప్పటికి వృద్ధుడును సేవ చాలించి రిటైర్డ్ కావలసినవాడైనను యోహానును క్రొత్త పనికి దేవుడు నడిపించాడు. ఇంతవరకు సంఘములో, లోకములో సేవచేసెను. ఇప్పుడు సన్నిధిలో సేవచేయవలెను, గనుక పద్మసులంకకు నడిపించెను.

ఈ యోహాను 1. లోకములో సేవచేసెను. 2. సంఘములో సేవచేసెను 3. సన్నిధిలో సేవచేసెను. ఈ మూడింటిలోను సేవ తప్పలేదు. ఈ మాటలు విన్న దేవుని బిడ్డలారా మీరును రక్షింపబడినవారైతే ఈయోహానుయొక్క వరుసలోకి రండి.

1. ప్రభువును గూర్చి లోకములో ప్రకటించండి.

2. ప్రభువునుగూర్చి సంఘములో ప్రకటించండి.

3. ప్రభువునుగూర్చి సన్నిధిలో ప్రకటించండి. ప్రకటన 65 పుస్తకముల ప్రకటనయై యున్నది. మన జీవితములో ఎప్పుడు ప్రభువును తెలిసికొన్నామో, అది మొదలు సన్నిధిలోనికి వచ్చువరకు ఉన్న కాలమంతయు సన్నిధి కూటములు తేజరిల్లును గాక! ఆమేన్.

# 9. దైవసహవాస సంబంధ కళ

**కీర్తన. 150, యోహాను 3:29-30, 1యోహా. 1:3.**

షారోను పుష్పమువంటి -సంఘవధువునకు క్రీస్తు = ఏరూప మిచ్చెనో నే - నెన్నగలనా ॥షారోను మైదానము॥

ప్రార్థన:- మాదేవా! ప్రియ పరలోకపుతండ్రీ! నీతో సహవాసము గలిగియున్నదే నీ సన్నిధి, అట్టి గొప్ప అంతస్థును, నీ శుభగుణములను నేటి వర్తమానముద్వారా మాకు అద్దుమని క్రీస్తు యేసు ద్వారా వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

విశ్వాసము లేనివారలారా! అని అనిపించుకొన్ననూ విశ్వాసము గలవారలారా! మీకు ఆ విశ్వాసము కలుగునుగాక! ఆమేన్.

ప్రియులారా! చాలా కాలము క్రిందట ఒకప్పుడు ప్రభువు మా కూటములలో ఏమి చెప్పెననగా మీరు చాలా గడుసు పిల్లలు ఇది దాని అర్ధము మీకు తెలియదు, గాని స్తుతి చేయడము ద్వారా దాని అర్ధము తెలిసికొన్నాము. వరములు వాడుకొన్నాము స్తుతి అంటే ఏమిటంటే మద్దెల శబ్ధము. మద్దెలని రెండు ప్రక్కల కొడతారు, రెండు కలిపి కొడితే ఒక శబ్దము వచ్చును. ఒక ప్రక్కన శబ్దము ఎందుకంటే నా మనస్సులోనుండి నేను చెప్పిన నా కోరిక, ప్రార్థన నెరవేరినది, గనుక సంతోష శబ్దము. ఈ రెండవ శబ్దము నోటిద్వారా రాదు, నోటిద్వారానే వస్తుందిగాని కొంచెము ఆలస్యముగా వచ్చును. అది వచ్చేవరకు హృదయములోనే ఉంటుంది అదే స్తుతి.

మనము ప్రార్థించకముందే, ఆ ప్రార్థన మన హృదయములోనే ఉంటుంది. ఇది అందరికికాదు, కాని ఈ తీరు

తెలిసిన వారికి తెలియును. అందుచేతనే తండ్రి అన్నారు మీరు గడుసు పిల్లలు. గనుక నేను ఇయ్యకముందే నా గుప్పిలి విప్పి వరములు తీసికొంటున్నారు. ఇప్పుడు నేనేమి అనను. అంటే వారు మృతులైనప్పటినుండి సజీవులైనప్పటికిని పెండ్లి కుమార్తె వరుసలోనివారు అని గ్రహించుకొనవలెను. మన దేశములో ఆ వాడుక లేదుగాని నేను చెప్పుతాను ఆ వాడుక ఐరోపాలోనే ఉంది. ఒక ఇంటిలో పెండ్లికావలసిన ఏర్పాటుగల అమ్మాయి ఉన్నది. ఇంకొక ఇంటిలో ఆ అమ్మాయిని పెండ్లి చేసికొనే ఆయన ఉన్నాడు. ఆ ఇద్దరును అప్పుడప్పుడు మీటింగులలోను, తల్లిదండ్రుల ఇంటిలోను కలుసుకొంటు ఉండేవారు. కలుసుకున్న ప్రతిసారి షేక్‌హేండ్ ఇచ్చుకుంటారా! లేదా! ఆయన చేతిలో ఏమైన ఉంటే ఈమెకు ఇస్తారు. ఈమె చేతులో ఏమైన ఉంటే ఆయన తీసికొంటాడా? ఎందుకంటే వారు ఎలాగైన పెండ్లి చేసికొంటారు గనుక ఇక సిగ్గు ఉండదు. ఈ పరిచయము ఈ లోకములో ఉన్న సంఘము (విశ్వాసి) కలిగియుంటే ఆయన గుప్పిలిలోని వరములు తీసికొనుటకు సిగ్గుపడవు, భయపడవు. మీరట్టివారై ఉంటే ఇప్పుడే పెండ్లికుమార్తె వరుసలోనివారని గ్రహించుకొనండి. పెండ్లికి ముందు పెండ్లి కుమారుడు వేరే వీధిలో , పెండ్లికుమార్తె మరియొక వీధిలో ఉంటే, వారిద్దరికీ ఇంకా పెండ్లికాక మునుపే పెండ్లికుమారుడును, పెండ్లి కుమార్తె అను తలంపు మన దేశ వాసులు కలిగియుంటారా? అదే సన్నిధి. ఆమె ఒక చోట ఉంటుంది ఆయన ఇంకొక చోట ఉన్నాడు. కాని ఇరువురి తలంపులు ఒకటే అయినవి అదే సన్నిధి.

అట్లే యేసుప్రభువు పరలోకములో ఉన్నాడు. సంఘము భూమిమీద ఉన్నది. అయినప్పటికి తలంపు ఉంటుందా? ఉండదు.

అయితే ఈ నరలోకములో పరలోకము వారియొక్క పెండ్లికుమార్తె తయారగుచున్నది. ఇది ఈ లోకము సైతాను సంబంధము గనుక ఈ పెండ్లి కుమార్తెకు ఆ సైతాను తలంపు ఉంటే మొదలు చెడిపోతుంది. ఏర్పాటు కానిది వస్తుంది, ఏర్పాటు చెడిపోతుంది. మీరెప్పుడును పరలోకపు పెండ్లి కుమార్తె తలంపే కలిగి యుండవలెను. మరొక తలంపు కలిగియుండరాదు. పెండ్లి ఏర్పాటు అయిన తరువాత పెండ్లి కుమార్తె యొక్క ముఖ వర్చస్సు మారుతుందా! మామూలుగానే ఉంటుందో? పెండ్లి కళ ఆరంభము లోపల సంతోషమున్నది. గనుక అది ఎంత దాచుకున్నను దాగక ఆ వెలుగు బైటికి వచ్చి కళ కనబడక మానదు. అలాగే దైవ సన్నిధిలో ఉన్నవారు ఆ గదిలో అనుభవించిన దైవకళ గది బైటికి వచ్చినను కనబడుచునే ఉండును. ఎవరికి కనబడుచున్నదో అంటే చేతులెత్తండి. ఈ ప్రశ్నకి జవాబు మనసులో చెప్పుకొనండి.

బైబిలు మిషనులో స్థిరమైన కూటములు ఉన్నందున మనకు ఉపయోగమేగాని ప్రజలకు ఏమి ఉపయోగము? ఇతర కూటముల వారు లేని అక్కర్లు మన సన్నిధి కూట స్థలాలకు చెప్పుకుంటారు. ప్రభువు ఏమి చెప్పారో చెప్పు అన్నా! దేవునిని అడగటము మాకు చేతకాదు. అడిగినను ఆయన మాకు జవాబు ఇయ్యడు. ఆయన జవాబు ఇచ్చినా మాకు వినబడదు. గనుక మీరు మా గురించియే ఆ ప్రభువును అడిగి జవాబు ఏమి తెస్తారో అది మాకు చెప్పండి అని అంటారు. అదే లాభము మాకు అని అంటారు. అట్టివారు విశ్వాసులా? క్రీస్తును నమ్మినారు గనుక విశ్వాసులే, గనుక వారు విశ్వాసుల రోడ్డుమీదకు (క్రైస్తవ విశ్వాసులందరూ నడిచే రోడ్డుమీదకు - క్రైస్తవ మార్గములోనికి)

వచ్చారు. కాని ఆ దర్శనాలు సరిగా లేకపోతే అది వట్టిదే అని చెప్పి తిరిగి ఆ రోడ్డు దిగి ఇంకో రోడ్డు ఎక్కుతారు. గనుక సన్నిధి కూటములు స్థాపించుకొనుట ద్వారా సంతోషము కాదు కాని ఎప్పటికప్పుడు ఆత్మీయ స్థితిని వృద్ధి చేసికొనుచు తప్పుడు దర్శనములు రాకుండా చూచుకొనుము.

నా ప్రార్థన మెట్లు ప్రకారము ఎవరైనా సరే విశ్వాసియైన, అవిశ్వాసియైన, క్రైస్తవుడైన, అన్యుడైన, దుష్టుడైన (సాధనచేసి చూసిన యెడల) వారు ధన్యుడే. ఎందుచేతనంటే అతడు నా సన్నిధిలోనికి వస్తాడు. గుంటూరు సన్నిధిలోనికి కాదు ప్రార్థనా ప్రకారము అతడెక్కడ చేయునో అక్కడే దానంతట అదే సన్నిధి కూటము ఏర్పడును, అదే సన్నిధి. సన్నిధి కూటము గురించి విననక్కర్లేదు. మొదట మనోనిదానము, పాపపు ఒప్పుదల మెట్టు, ఈ విధముగా అన్ని మెట్లు చేసి కనిపెట్టిన వెలుగు గదిలోనికి వస్తుంది. మీరెప్పుడు చూడలేదా?ఉదయమున ఎండ ముందు గదిలోనికి వచ్చును. అలాగే కనిపెట్టిన గంటలో కనిపెట్టుచున్న వారి జీవితములో వెలుగు వస్తుంది. ఆ వెలుగు క్రమముగా వృద్ధియై ప్రభువుతో మాట్లాడుట జరుగుతుంది అదే దైవసన్నిధి. బైబిలు మిషను ఉన్నటువంటి స్థలాలలో బైబిలు మిషను దాటి బైటనున్న వారికి ఏమి ఉపయోగము! వారికి ఇవి ఏమియు తెలియవు. వారు మంచివారేగాని వారికేమియు తెలియదు. కూటమందున్న వారికి ఏమి ప్రయోజనము? వారి సన్నిధి కూటములో ప్రభువు వారికి కనబడి, వారితో మాట్లాడుటయే.

నిన్న బైబిలులో సన్నిధి గురించి ఎక్కడెక్కడ ఉన్నదో ఆ వాక్యములు ఏరి కొద్దికొద్దిగా వివరించాను. గాని ప్రసంగముకాదు

బైబిలు క్లాస్‌లో విద్యార్థులను కూర్చోబెట్టి ఏ ప్రకారముగా బైబిలు పాఠములు చెప్పుతారో ఆ ప్రకారముగా కొద్దికొద్దిగా చెప్పాను. కాని ప్రసంగము చేయలేదు. నేనొకప్పుడు బైబిలు టీచర్‌ని గనుక ఆ వాలు వచ్చినది. గనుక కొద్దిగా చెప్పాను. మిషనెరీలు ఏలాగు బైబిలు పాటము చెప్పారో ఆలాగే చెప్పితిని.

నిర్గమ. 33:14లో ఈలాగున్నది. "నా సన్నిధి నీతో వచ్చును", అదే ప్రసంగ వాక్యము. ఆ వచనముమీద ఒక పావుగంటో, గంటో ప్రసంగము చేస్తాను. అది చేయలేదు. గనుక బైబిలు పాఠానికి, ప్రసంగానికి గల తేడా ఇప్పుడు చెప్తాను. మొదటి రోజున నేను బైబిలు పాఠము చెప్పాను రెండవ రోజున ఈ వాక్యము ప్రసంగించాను. విద్యార్థులు విన్నారు. నిన్ననే ఈ వాక్యము చెప్పాను. నిన్నటి దినము ప్రసంగము వినినవారు ఇంకా ఈరోజున ఏమి చెప్తారో ఈ వాక్యముతో అని అనుకుంటారు. ఆలాగు అనుకున్నవారు ప్రసంగము అంతా విన్న తరువాత అబ్బో! ఎన్ని సంగతులున్నవి, ఇవి ఎప్పుడు వినలేదుగదా అని అనుకుంటారు.


ఒకరోజు బైబిలు పాఠము, 2వ రోజు ప్రసంగము లేక ఉపన్యాసము 3వ రోజున వివాదము అంటే ఏమిటంటే ఆ వాక్యముమీద ప్రశ్నలు వేసి తిప్పలుపెట్టుట. ఆ వాక్య పాఠములమీద, ఆ వాక్య ప్రసంగములమీద ఇష్టము వచ్చిన ప్రశ్నలువేసి వివాదము పెట్టుట. 4. అలాగు చేసినట్లైన అప్పుడు ఇంకా ఎక్కువ సంగతులు తెలిసి వాక్యముయొక్క అర్థము హృదయములో స్థిరమైపోవును. 4వ రోజున మాస్టారు ఏమి చేస్తారంటే పిల్లలందరికిని అన్ని వాక్యములు ఇచ్చి రెండు పేజీల ప్రసంగము వ్రాసుకొని రమ్మంటారు. తర్వాత రోజున వారు

వ్రాసికొచ్చినవి చదువుతారు. వారు వ్రాసిన వాక్యార్ధములు బాగా ఉంటే మాస్టరుగారు సంతోషిస్తారు, వ్యతిరేకముగా వ్రాస్తే నవ్వుకుంటారు. బైబిలు క్లాసు ఏమంటే 1) బైబిలు చెప్పుట, 2) ప్రసంగము చెప్పుట, 3) వివాదము. 4) ప్రసంగ అభ్యాసము చేయుట. ఈ నాలుగు కలిపితే ప్రసంగము అయినది. అబ్బాయీ! ఈ నాలుగు ఏలాగు నేర్చుకోవాలో రేపు యేసుప్రభువు వచ్చి నీకు పాఠము నేర్పుతారంటే ఈలాగున మీరు చేతులు ముడుచుకొని కూర్చొని, స్నానము చేసి, తెల్లబట్టలు కట్టుకొని, కలము తీసికొని నమస్కారము చేసి, చేసిన తప్పులు ఓ ప్రభువా! క్షమించు, అని బెంచీలు తీసివేసి చాపలు వేసి క్రిందకూర్చొని వ్రాసికొంటారు. అప్పుడు ప్రభువు వచ్చి చెప్పుతారు. ఈ నాలుగు రోజులు పాఠములు నలిగినవి గనుక బాగా పాఠములు నేర్చుకొన్నారు. గనుక 5వ రోజున ప్రభువు వచ్చి అన్ని చెప్పుతారు. ఆలాగు ప్రభువు వచ్చి చెప్పకపోతే 9 రోజులు చేసిన బోధ అంతా సున్న! ప్రభువు వచ్చి చెప్పితే సన్నిధి కూటమునకు ఫలితము చేకూరును. అయ్యగారంటారు! అబ్బాయ్ నా మీద మీరు వేసిన ప్రశ్నలన్నియు ఈ వేళ మీరు ప్రభువు మీద వేయండి. అప్పుడు బైబిలు వేదాంతము, పాఠశాల పని పూర్తియైనవి. కాని ఇప్పుడు అది లేదు. 40 ఏండ్ల నుండి నేను చెప్పుచున్నాను గాని ఎవరు చేయలేదు, నమ్మలేదు. గుంటూరు వారు చేసిరి. దానికంటే ముందు బెజవాడవారు ఆరంభించి ఆపుచేసారు. అప్పుడు వారికి ఒకసారి అయ్యగారు వెళ్ళి చూచినప్పుడు వారి ముఖములు చూడగానే తెలిసిపోయింది. మరలా వారు సన్నిధి పని ఆరంభించి ఆ పని క్రమముగా సాగించారు కాని మొదటి పట్టు పోయింది, పోయిన

పట్టు వారికి తెలియదు. గనుక నేను చెప్పవలసిన ప్రోగ్రాము చెప్పాను, గనుక మీ స్వంత ఖర్చులమీద ఒక నెలంతా అయ్యగారి వద్ద ఉంటే ఈ చెప్పినదంతా చేయిస్తారు. మనము నెలరోజులకే ఈలాగు అనుకుంటే అమెరికాలో ఒక పాదిరిగారిని తయారు చేయడానికి 7సంవత్సరములు పట్టును.

ప్రార్థన:- దయారసముగల ఓ తండ్రీ! నీ కృప మమ్మును వెంబడిస్తున్నందున స్తోత్రము. దురాత్మలుకూడ వెంబడిస్తు హాని చేయగోరుచున్నందున అట్టి హాని కలుగకుండుటకై అనుదినము నీ కృప వెంబడింపచేయుచున్నందున మా వందనములు. ఈ వేళ నీవు మా ద్వారా మాట్లాడవలసిన, చేయువలసిన కార్యక్రమమంతటి మూలముగా మహిమ పొందుమని నీ కుమారుని ద్వారా వేడుకొను చున్నాము ఆమేన్.

# సన్నిధి చార్టు ముగింపు


1,2,3,4,5,6,7,8,9,10,11,12,13,14,15,16,17,18,19,20,21,22,23,24,25,26,27,28,29,30,31,32,33,34,35,36,37,38,39,40,41,42,43,44,45

# 10. సన్నిధి వన్నె చక్రము:-

1. ఆది. 4:12-14

2. నిర్గమ. 33:14

సన్నిధికి దైవజనులుకూడ వచ్చును.

3. నిర్గమ. 3:15 సన్నిధి విధాయకముగా వచ్చును.

4. నిర్గమ. 25:30 నిత్య సన్నిధిలో సన్నిధి రొట్టెలు వాడుక, సముఖపు రొట్టెలు సన్నిధియందు ఆ రొట్టెలు ఉండెను లేవీ. 22:2. అపవిత్రుడు పవిత్ర వస్తువును సమీపించకూడదు. సమీపించిన దైవసన్నిధిని అతడు కొట్టి వేయబడును. నిర్గమ. 25:30 నిత్యము ఆయన సన్నిధిని రొట్టెలు ఉండవలెనని ఆజ్ఞ.

5. 1దిన. 5:16-24 సన్నిధిలో ఘనతా ప్రభావములుండును.

6. 1దిన. 16:33 సన్నిధిలో చెట్లు సంతోషించును

7. యోబు. 1:12వ. దేవుని సన్నిధిలోనుండి రెండవ కయీను అయిన (సహోదరునిమీద చాడీలు చెప్పువాడు) సాతాను వెళ్ళిపోవుట.

8. యోబు. 2:7 రెండవ కయీను అయిన (సహోదరునిమీద చాడీ చెప్పువాడు) సాతాను దేవుని సన్నిధిలో నుండి వెళ్ళిపోవుట.

9. యోబు. 23:15 సన్నిధిని భయపడు భక్తుడు మనకిప్పుడు లేడు. ఎందుకంటే దేవుడు మనిషైనాడు గనుక.

10. కీర్తన. 16:11 సన్నిధిలో పూర్ణానందము

11. కీర్తన. 17:2 సన్నిధిలో నుండి న్యాయమైన తీర్పు వచ్చును

12. దా.కీర్తన. 31:20 భక్తులు సన్నిధిలో దాగుకొని యుందురు.

13. దా.కీర్తన. 11 భక్తులు నీ సన్నిధిలో నుండి త్రోసివేయబడుదురు.

14. దా.కీర్తన. 68:2. భక్తిహీనులు సన్నిధివల్ల నశింతురు.

15. దా.కీర్తన. 68:8 భూమియాకాశములు సన్నిధిలో కదులును.

16. దా.కీర్తన. 14:7. సన్నిధికి యాకోబుయొక్క దైవసన్నిధి అని పేరు వచ్చెను. మన సన్నిధి కూటములన్నిటికి ఈ పేరే రావలెను.

17. దా. కీర్తన. 97:5. సన్నిధిలో కొండలు కరుగును.

18. దా. కీర్తన. 39:7. సన్నిధి పారిపోవలసిన స్థలముకాదు కాని ఉండవలసిన స్థలము.

19. దా.కీర్తన. 140:13. సన్నిధి యదార్ధవంతుల నివాసము. కూటానికి వచ్చే కుట్ర, విరోధము, అసూయ పెట్టుకొని సన్నిధికి వస్తారు. మోకాళ్ళూనలేనివారు తలగడ వేసికొనవచ్చును. లేకపోతే నిలువబడి ఉండాలి.

20. యెషయా. 19:1. సన్నిధిలో బొమ్మలు కలవరపడుట నరులు నమ్మకపోతే బొమ్మలు కదలి మాట్లాడును. చెట్లు నమస్కారములు చేయును, విగ్రహములు మాట్లాడును.

21. యెషయా. 63:9. సన్నిధియందు దూతలుగలరు. వర్ధనపు సాల్మన్ అనే ఆయన ఒడ్డునపడ్డాడు అనగా మురికి కాల్వలలో పడిన వెంటనే ఒడ్డున ఉన్నాడు. అదే దేవదూతల సహాయము.

22. యెషయా. 64:3. సన్నిధి అన్యజనులు కలవరపడుట అదే మనకాలములో అక్కడక్కడ జరుగుచున్నది. తరువాత అంతా జరుగును.

23. యెషయా. 64:1. సన్నిధిని పర్వతములు తత్తరిల్లును, పర్వతములు కదలనిది సన్నిదిరాగానే కదులును.

24. యిర్మీయా. 4:26. సన్నిధి ఈ వచనము పూర్తిగా ఏడేండ్ల కాలములో పాలస్తీనాలో జరుగుతుంది. జర్మనీ, ఇటలీ, కొరియాలో జరిగింది.

25. యిర్మీయా. 5:26. ఈ వాక్యము బెజవాడలో ఆర్య సమాజమువారు ఇలా అంటున్నారు. క్రైస్తవులు మనలను భయపెట్టు చున్నారుగాని (క్రీస్తు వస్తాడని) ఇది ఎన్నడు జరుగదు. ఆయన ఎప్పుడు మన దగ్గరే ఉంటున్నారుగదా! రావడమేమిటి అంటున్నారు. మన క్రైస్తవులలో కొందరు క్రీస్తునందు ఆయన రాకడయందు విశ్వాసము కలిగి ఉండడములో రకరకాలు, ఆయనయొద్దకు రావడములో రకరకాలు, వెళ్ళడములో రకరకాలు ఉన్నవి.

26. యిర్మి. 52:3. సన్నిధిని చీల్చి వేయును. మీరు బాగా జ్ఞాపకముంచుకొనండి. ఏమిటంటే సన్నిధి కూటములు లేస్తున్నవి గనుక శక్తిపూజలనేకములు ఉంటున్నవి. చాతబడి, సోదె,

పద్మయాగము, కట్టుబోతుతనము ఇవన్నియు బైబిలు మిషనుమీదే ప్రయోగిస్తారు. జాగ్రత్తగా నుండండి. చెప్పలేదంటారు మనమీదే వెయ్యాలా? మనమే సన్నిధి కూటాలు ఏర్పరచాలా?

27. యెహెజ్కేలు. 38:20. ఇదికూడ ఏడేండ్ల పాలనలోనిదే. కిరణము, శాఖ, రష్యా దేశములో కొంత జరిగినవి. గోగు అంటే రష్యా గోగు అను మాగోగు అను రెండు సైన్యాలు. గోగు అనగా "రష్యా" మాగోగు అనగా అక్కడే ఇంకొక సైన్యము.

28. యెూనా. 1:3 యెూనా సన్నిధిలో నుండి పారిపోయెను.

29. యోనా. 1:10. సన్నిధిలో నుండి పారిపోతారు. దాగుటకు వీలులేదు. కయీను వెళ్ళడానికి, యోనా వెళ్ళడానికి తేడా ఉన్నది. బైబిలులో ఒకాయన దేవుని సన్నిధిని ఎదిరించి వెళ్ళిపోయినాడు. కయీను రెండవ ఆయన నీ సన్నిధినుండి నన్ను త్రోసివేయకుమని దావీదు అన్నాడు. యోనా పని చేయలేక దైవసన్నిధి నుండి పారిపోవుచున్నాడు. అంతేకాని దేవునిమీద తిరుగపడలేదు. అందుకే దేవుడు కనికరించినాడు. యోనా అనగా పావురము.

30. నహూము. 1:5. ప్రవక్తలందరు రాబోవు శ్రమలు చూచారు. రాబోయే మహిమకూడ చూచారు. ఈ రెండు కనబడినవి ప్రవక్తలకు.

31. జెఫన్యా. 1:7. (ఆంగ్లికన్ చర్చి) రాజమండ్రి చర్చిలో ఆల్టరు దగ్గర ఈ వాక్యమున్నది. ఏడేండ్ల పరిపాలన దినమని ఎక్కడ వస్తుందో అది చర్చి పరిపాలన. క్రీస్తుదినమని వస్తే రాకడ దినము. అంటే అవిశ్వాసులు, దుర్మార్గులు నరకములోనికి వెళ్ళే

దినము, శిక్షదినము. ఇక్కడకు వచ్చువారు బేతేలు గృహము వరండా ఎక్కకముందే మాట్లాడుట మారతారు, తరువాత మౌనముగా నుంటారు ఎలాగంటే ఇంగ్లీషు గుడిలోని వారివలె మౌనముగా ఉందురు.

A,B,C విటమిన్స్ వృద్ధి అగుటకు ఆయా విధములైన పదార్ధములు భుజించుటవల్ల వాటిపని కనబడును. ఒకే పదార్ధములో అన్ని విటమిన్స్ వృద్ధి పొందే పదార్ధము లేకపోవచ్చును. ఆలాగే వాక్య పఠన ఒక విటమిన్, ప్రార్థన ఒక విటమిన్, కానుక, పరిచర్య, సేవ, స్తుతి, ఇవన్నీ ఒక్కొక్క విటమిన్ పనిచేయును. అన్ని విటమిన్స్‌ను వృద్ధిచేసే ఒకే పదార్ధములేదు. అయితే కనిపెట్టుట, సన్నిధి సంపద, దైవసన్నిధి అనే పేర్లుగల ఈ పదార్థములో అన్ని విటిన్స్ గలవు. సన్నిధి సంపదలో 13 విటమిన్స్‌ను ఎత్తి చూపించిరి. మనకు తెలియనివి అర్ధము కానివి, మన జ్ఞానమునకు అందనివి, వివరించుటకు వీలుకాని విటమిన్స్ అన్నిటని వృద్ధిపొందించునది ఈ దైవసన్నిధి. మనో విచారములో 99వ "ఎన్ని ప్రార్థనలు చేసిన నా – యెదుట ఊరకె కనిపెట్టనిచో = ఎన్నడును సత్యము సంతుష్టి – ఎరుగవు, కనిపెట్టుము".

షరా:– నియమిత టైమునకు దైవసన్నిధిలోనికి వెళ్లుట పాప పతనమునకు ముందు దేవునితో ఆదాము, హవ్వలు చేసిన సహవాసము వంటిది.అనగా (క్రమము గలిగిన పరిశుద్ధ మహిమ సహవాసము)

షరా:– నియమిత కాలము మీరి దైవసన్నిధిలోనికి వెళ్ళుట ఆదాము, హవ్వలు పాపపతనము తర్వాత దేవునితో వారికిగల సహవాసము వంటిది.

1. సన్నిధి చార్టులో ఉదహరింపబడిన బైబిలు వాక్యములును, వాటియొక్క వివరములును కలిపి ఒక గొప్ప బోధగా ఏర్పడినది. ఇది బోధ పత్రిక. ఇది విన్నప్పుడు వ్రాసినప్పుడు నీ మనస్సులో ఏలాగుండునో గుర్తించండి.

2. మీరు ఒకరోజున ఈ చార్టులోనిదంతయు బాగుగాను మనసునపెట్టి చదువుకొని వెంటనే సన్నిధి గదిలోనికివెళ్లి ఏదోయొక అంశముమీద ప్రార్థించేటప్పుడు నీ మనస్సు ఏలాగుండునో గుర్తించండి.

3. సన్నిధి గదిలోనుండి బైటకు వచ్చిన తరువాత నీ ప్రార్థన యొక్క ఫలితముగా నెరవేర్పు ఎట్లుండునో గుర్తించండి. అప్పుడు దేవుని వాక్యము ఎంత సత్యమైనదో అనుభవ పూర్వకముగా తెలిసికొనగలరు. దేవుని మహిమపర్తురు.

4. ఇదంతయు మీరు ఎవరికైనా బోధించేటప్పుడు నీ మనస్సును వారి మనస్సు ఎట్లుండునో గుర్తించండి (లూకా. 6:35). మీరైతే ఎట్టివాటినైనను నిరాశపడక.....

షరా:- 1. నీవు పై వాక్యములన్ని జ్ఞాపకము చేసికొనుచు మహాధైర్యముతో సన్నిధి గదిలోనికి ఒక కఠినాత్ముని గురించి ప్రార్థించేటందుకు వెళ్లేటప్పుడు బైలుదేరే స్థలమునకును, సన్నిధిగది స్థలమునకును మధ్యను అనేక ప్రశ్నలు మిడతల దండువలె రయముగా కమ్మును. ఆ ప్రశ్నలేమనగా 1. ఇతడు చాలా కాలమునుండి కఠినాత్ముడు మారునా? 2. ఇప్పుడు మారుటకు దేవుడు మాత్రము మార్చగలడా? 3. ఆయన మార్పు కలిగితే కయీను జలప్రళయ జనము, ఫరో, సౌలు, ఇస్కరియోతు యూదాలు ఎందుకు మారలేదు. అట్టివారిలో ఇతడు ఒకడైతే

దేవుడు మాత్రము మార్చగలడా? ఆయనకు సాధ్యమా? 4. ఒకవేళ దేవునికి సాధ్యమైతే ప్రార్ధనయున్నను, విశ్వాసమున్ననూ సరిపోవునా? 5. ఒకరు ఒకరిని గురించి ప్రార్థించిన తరువాత అతడు మరింత చెడిపోయినాడట! ఇతనికి అట్లగునేమో! 6. కొంతమంది విశ్వాసులు కలసి నన్ను గురించి ప్రార్ధన చేస్తున్నారని మరియొకరు విని తనను గురించి మరింత చెలరేగి యున్నారట. చెలరేగి, చెలరేగి అతను రాత్రి మంచముపై పరుండి నేను ఏమంత చెడ్డవాడనని ప్రార్ధన పెట్టుకొన్నారు? ఫలాని ఫలాని వారికంటే చెడ్డవాడనా? అని అనుకుంటూ ఉంటే చెంతను ఉన్నవారు విన్నారు. అటువంటి అతడు ఇంకేమి మారును? ఇంకేమి మారగలడు? మరియొక సంగతి: మరియొక సంగతినిగూర్చి ప్రార్ధన పెట్టుకొని మరుసటి దినమందు వారియొద్దకు వెళ్లి సన్నిధి చార్టు చదివి, వినిపించి అయ్యా! మీకొరకు మేము నిన్న ప్రార్థించినాము అని చెప్పి ఇదంతయు చదివి వినిపించితే లేక దీని ప్రతి చేతులోపెట్టి ఈవేళ మీరు మిమ్మును గురించి ప్రార్థించుకొనండి అని చెప్పితే మీరు నాకు ప్రార్థించమని చెప్పేవారు? ఇంకేమి ప్రార్ధన చేస్తారు? ఇట్టి ప్రశ్నలు మనలోనికి రాగా సన్నిధికి వెళ్లడము ఆగిపోవును. వెళ్లినా ప్రార్ధన వీలైనా ఆగిపోవును గనుక మెళకువగా ఉండుడి.

**చార్టుయొక్క సారాంశము:-** దేవుడు నీ ప్రార్ధన ఆలకిస్తాడు అనేది.

షరా:- సన్నిధి గదిలోనుండి బైటికి వచ్చేటప్పుడు 1సమూ. 1:17 జ్ఞాపకము తెచ్చుకొనండి. అదేదనగా 1. నీవు క్షేమముగా వెళ్లుము 2. ఇశ్రాయేలీయుల దేవునితో నీవు చేసికొనిన మనవి ఆయన

దయచేయును. 3. అపో॥కార్య॥ 10:4 అనేక ప్రార్థనలు దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి. ఇవికూడా బైటికి వచ్చేటప్పుడే జ్ఞాపకము తెచ్చుకొనండి.

షరా:– **జవాబులు లేని నెరవేర్పులుకూడా బైబిలులో ఉన్నవి.** 1. లోతును రక్షిస్తానని అబ్రాహాముతో దేవుడు పలుకలేదుగాని నెరవేర్పు కలిగినది (ఆది. 19వ అధ్యాయము). 2. ఏమియు దర్శనము వచ్చునని దేవుడు స్వయముగా చెప్పలేదుగాని నెరవేర్పు చెప్పెను. మేఘమువలన (1రాజులు. 17వ అధ్యాయము) నెరవేర్పు కనబడినది. 3. యెరూషలేము సంఘముయొక్క ప్రార్థన సమయమప్పుడు పేతురును విడిపిస్తానని దేవుడు చెప్పలేదు గాని పేతురు తలుపు కొట్టుటద్వారా దేవుడు మాట్లాడెను (అపో॥ 12:13). ఈ పై ఉదాహరణల్లో – జవాబులేని నెరవేర్పులు గుర్తించగలము.

# 11. కనిపెట్టు వాక్యములు

1. నీకొరకు కనిపెట్టువారిలో ఎవడును సిగ్గునొందడు. (కీర్తన 25:3).

2. యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము. ధైర్యము తెచ్చుకొని నీ హృదయమును నిబ్బరముగా నుంచుకొనుము. యెహోవా కొరకు కనిపెట్టుకొని యుండుము (కీర్తన 27:14).

3. యెహోవా ఎదుట మౌనముగానుండి ఆయనకొరకు కనిపెట్టుకొనుము (కీర్తన 37:7).

4. దేవా! సీయోనులో మౌనముగా నుండుట నీకు స్తుతి చెల్లించుటే, (కీర్తన 65:1).

5. నా దేవునికొరకు కనిపెట్టుటచేత నా కన్నులు క్షీణించిపోయెను (కీర్తన 69:3).

6. ఆయన కార్యములను వెంటనే మరచిపోయిరి. ఆయన ఆలోచనకొరకు కనిపెట్టుకొనకపోయిరి (కీర్తన 106:13).

7. యెహోవాకొరకు ఎదురు చూచువారు నూతన బలము పొందుదురు. వారు పక్షిరాజులవలె రెక్కలుచాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచిపోవుదురు (యెషయా 40:31).

8. తనకొరకు కనిపెట్టువాని విషయమై, నీవు తప్ప తన కార్యము సఫలముచేయు మరి ఏ దేవునిని, ఎవడు నేకాలమున చూచి యుండలేదు. అట్టి దేవుడు కలడన్న సమాచారము మనుష్యులకు వినబడలేదు. అట్టి సంగతి వారికి తెలిసియుండలేదు (యెష. 64:4).

9. ఆయన నాకు ఏమి సెలవిచ్చునో, నా వాదము విషయమై నేనేమి చెప్పుదునో చూచుటకై నేను నా కావలి స్థలముమీదను,

గోపురముమీదను, కనిపెట్టుకొని యుందుననుకొనగా యెహోవా నాకు ఈలాగు సెలవిచ్చెను– 'చదువువాడు పరుగెత్తుచు చదువవీలగునట్లు నీవు ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము. ఆ దర్శన విషయము నిర్ణయకాలమున జరుగును, సమాప్తమగుటకై ఆతుర పడుచున్నది, అది తప్పక నెరవేరును. అది ఆలస్యముగా వచ్చినను దానికొరకు కనిపెట్టుము. అది తప్పక జరుగును, జాగుచేయక వచ్చును (హబక్కూకు 2:1–3).

10. ఆయన వారిని కలిసికొని ఈలాగు ఆజ్ఞాపించెను– 'మీరు యెరూషలేమునుండి వెళ్ళక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి' (అపో.కార్య. 1:4).

11. యెహోవా, నీ రక్షణకొరకు కనిపెట్టియున్నాను (ఆది.కా. 49:18).

12. ప్రభువా! సైన్యములకధిపతివగు యెహోవా, నీ కొరకు కనిపెట్టుకొనువారికి నావలన సిగ్గు కలుగనియ్యకుము (కీర్తన 69:6).

13. యెహోవాకొరకు కనిపెట్టుకొని యుండుము. ఆయన మార్గము ననుసరించుము. భూమిని స్వతంత్రించుకొనునట్లు ఆయన నిన్ను హెచ్చించును. భక్తిహీనులు నిర్మూలము కాగా నీవు చూచెదవు (కీర్తన 37:34).

14. నా ప్రాణము దేవుని నమ్ముకొని మౌనముగా ఉన్నది. ఆయనవలన నాకు రక్షణ కలుగును (కీర్తన 62:1).

15. నీవు దాని నెరవేర్చితివి గనుక నేను నిత్యము నిన్ను స్తుతించెదను. నీ నామము నీ భక్తుల దృష్టికి ఉత్తమమైనది. నేను దాని స్మరించి కనిపెట్టుచున్నాను (కీర్తన 52:9).

16. తగినకాలమున నీవు వాటికి ఆహారమిచ్చెదవని, ఇవన్నియు నీ దయకొరకు కనిపెట్టుచున్నవి (కీర్తన 104:27).

17. దాసుల కన్నులు తమ యజమానుని చేతితట్టును, దాసి కన్నులు తన యజమానురాలి చేతితట్టును చూచునట్టు, మనదేవుడైన యెహోవా మనలను కరుణించువరకు, **మన కన్నులు ఆయనతట్టు చూచుచున్నవి** (కీర్తన 123:2).

18. కీడునకు ప్రతికీడు చేసెదననుకొనవద్దు. యెహోవా కొరకు కనిపెట్టుకొనుము. ఆయన నిన్ను రక్షించును. (సామెతలు 20:22).

19. కావున మీయందు దయజూపవలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు. మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలువబడియున్నాడు. యెహోవా న్యాయముతీర్చు దేవుడు. ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరు ధన్యులు (యెషయా 30:18).

20. యాకోబు వంశమునకు తనముఖమును మరుగుచేసికొను యెహోవాను నమ్ముకొను నేను ఎదురు చూచుచున్నాను. ఆయన కొరకు నేను కనిపెట్టుచున్నాను (యెషయా 8:17).

21. రాజులు నిన్ను పోషించు తండ్రులుగాను, వారి రాణులు నీకు పాలిచ్చు దాదులుగాను ఉండెదరు. వారు భూమిమీద సాగిలపడి నీకు నమస్కారము చేసెదరు. నీ పాదముల ధూళి నాకెదరు. అప్పుడు నేను యెహోవాననియు, నాకొరకు కనిపెట్టుకొనువారు అవమానము నొందరనియు నీవు తెలిసికొందువు (యెషయా 49:23).

22. జనముల వ్యర్థ దేవతలలో వర్షము కురిపింప గలవారున్నారా? ఆకాశము వాననియ్యగలదా? మా దేవుడవైన యెహోవా! నీవేగదా దాని చేయుచున్నావు! నీవే ఈ క్రియలన్నియు చేయుచున్నావు; నీ కొరకే మేము కనిపెట్టుచున్నాము (యిర్మీయా 14:22).

23. నరులు ఆశకలిగి యెహోవా అనుగ్రహించు రక్షణకొరకు ఓపికతో కనిపెట్టుట మంచిది (విలాప 3:26).

24. కాబట్టి యెహోవా సెలవిచ్చు వాక్కు ఏదనగా– 'నాకొరకు కనిపెట్టుడి. నేను లేచి యెర పట్టుకొను దినము కొరకు కనిపెట్టి యుండుడి. నా ఉగ్రతను, నా కోపాగ్ని అంతటిని వారిమీద కుమ్మరించుటకై; అన్యజనులను పోగుచేయుటకును, గుంపులు గుంపులుగా రాజ్యములను సమకూర్చుటకును నేను నిశ్చయించుకొంటిని. నా రోషాగ్నిచేత భూమియంతయు కాలిపోవును (జెఫన్యా 3:8).

25. అది విరువబడిన దినమున, నేను చెప్పినది యెహోవా వాక్కు అని మందలో బలహీనములై, నన్ను కనిపెట్టుకొనియున్న గొర్రెలు తెలిసికొనెను (జెకర్యా 11:11).

26. యెరూషలేమునందు సుమెయోనను ఒక మనుష్యుడు ఉండెను. అతడు నీతిమంతుడును, భక్తిపరుడునైయుండి, ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టువాడు. పరిశుద్ధాత్మ అతనిమీద ఉండెను (లూకా 2:25).

27. తమ ప్రభువు పెండ్లివిందునుండి వచ్చి తట్టగానే, అతనికి తలుపుతీయుటకు అతడెప్పుడు వచ్చునో అని, అతనికొరకు ఎదురు చూచు మనుష్యులవలె ఉండుడి (లూకా 12:36).

28. మనము చూడనిదానికొరకు నిరీక్షించినయెడల, ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము (రోమా 8:25).

# 12. సన్నిధి వాక్యములు

1. "నాయొద్దకు వచ్చువానిని నేను ఎంతమాత్రము బైటికి త్రోసివేయను" యోహాను. 6:37 అని యేసుప్రభువు చెప్పెను.

2. "అడుగుడి మీకియ్యబడును" మత్త. 7:7.

3. "ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడవి మీకు కలుగును" మార్కు. 11:24. అని క్రీస్తు పలికెను.

4. 'నీవు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి రహస్యమందున్న నీతండ్రికి ప్రార్థన చేయుము. అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి ప్రతి ఫలమిచ్చును నీకు" మత్త. 6:6.

5. దేవుడు తాను ఏర్పరచుకొనిన వారు దివారాత్రులు తన్ను గూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా! ఆయన వారికి త్వరగా న్యాయము తీర్చును. లూకా. 18:7,8.

6. తన స్వకీయ కుమారుని అనుగ్రహించుటకు వెనుకదీయక మనమందరి కొరకు ఆయనను అప్పగించినాడు. ఆయనతోపాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు. రోమా. 8:32.

7. ఆత్మయు మన దౌర్బల్యము చూచి సహాయము చేయుచున్నాడు.

ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు. గాని ఉచ్చరింప శక్యముగాని మూలుగులతో ఆ ఆత్మతానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు (రోమా. 8:26).

8. దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పనము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి

జరుగుచున్నవని ఎరుగుదము” రోమా. 8:28 అని పౌలు చెప్పుచున్నాడు.

9. నీవు సమస్త క్రియలను చేయగలవని, నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు, నేనిప్పుడు తెలిసికొంటిని. యోబు. 42:2 అని యోబు చెప్పెను.

10. నేను యెహోవాను సర్వశరీరులకు దేవుడను, నాకసాధ్యమైనది ఏదైనా యుండునా! యిర్మి. 32:27 అని దేవుడు చెప్పుచున్నాడు.

11. ఇది మనుష్యులకు అసాధ్యమేకాని దేవుని సమస్తము సాధ్యము. మత్త. 19:26 అని ప్రభువు చెప్పెను.

12. నా నామమును బట్టి మీరు నన్నేమి అడిగినను నేను చేతును. యోహాను. 14:14 అని రక్షకుడు చెప్పెను.

13. మనలోకార్య సాధనమైన తనశక్తి చొప్పున మనము అడుగు వాటన్నిటికంటెను ఊహించు వాటన్నిటికంటెను, అత్యధికముగా చేయ శక్తిగల దేవునికి క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగునుగాక! ఆమేన్ (ఎఫెసీ. 3:21) అని పౌలు వ్రాసెను.

14. సమస్తమును మీవి (1కొరింథి. 3:21) అని పౌలు చెప్పుచున్నాడు. దేనినిగూర్చియు చింతింపకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధన విజ్ఞాపనములచేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి (ఫిలిప్పీ. 4:6).

“మనము చూడనిదానికొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము.” రోమా. 8:25.

**ప్రభువిచ్చిన వర్తమానము:-** నా ప్రియబిడ్డలారా! లోకములో శాంతి, సమాధానములు లేవు. కాబట్టి మీకు అట్టి

ధన్యత కలుగుటకు సన్నిధిని ఇచ్చితిని. ఇది విశ్వాసులకు ప్రత్యేకమైన మేలును, కృపయై యున్నది.

**1. నిజ సన్నిధి సభ్యుల లక్షణములు:–** ఇతరుల పాపముల గూర్చి సంభాషించుకొనక తన పాపములు దేవునియెదుట ఒప్పుకొనెడివారు. 2. సత్ ప్రవర్తన కలిగి యుండెడివారు. 3. తమ ఇష్టమునకు చోటు ఇవ్వక దేవుని చిత్తమునకై తృష్ణగొని యుండెడివారు. 4. దేవునియొక్క దివ్య లక్షణములను ధరించుకొనువారు. దేవుడు సమర్ధుడు గనుక తమకు వచ్చు కష్టనష్టములను సమర్ధించుకొనువారు. 5. ఐక్యత కలిగి అంతకంతకు అభివృద్ధిని కోరుచుండవలెనుగాని పోటీగా పనిచేయక ఇతరులను వృద్ధిలోనికి తీసికొని వచ్చెడివారు. 6. ఒకరు పాపములో పడవలెనని కోరిక యుండనివారు. 7. తమ సొంత తోటవలె ఇతరుల తోటలు ఎదుగవలెనని కోరెడివారు. 8. పొరుగువారిని ప్రేమించెడివారు.

**2. సన్నిధి లక్షణములు:–** 1. నిష్కపటమైన సన్నిధి 2. నిష్కళంకమైన సన్నిధి. 3. నిందారహితమైన సన్నిధై యుండవలెను. 4. నిధిగలదై యుండవలెను. 5. కృషిచేయునదైయుండవలెను. 6. ఐక్యతగలదై యుండవలెను. 7. ఐశ్వర్యముగలదై యుండవలెను. 8. శాంతి సమాధానములు గలదై యుండవలెను. 9. వృద్ధికోరునదై యుండవలెను. 10. అనుభవముకలదై యుండవలెను. 11. సాగిపోవునదై యుండవలెను. 12. సంతోషించునదై యుండవలెను. 13. సందేహము లేనిదై యుండవలెను. 14. సంతుష్టిగల సన్నిధి. 15. సమృద్ధిగల సన్నిధి. 16. సౌందర్యముగల సన్నిధి, 17. సౌఖ్యమిచ్చు సన్నిధి. 18. ప్రతి దానిని సాధించే సన్నిధి. 19. తనను సాగగొట్టె సన్నిధి. 20. శక్తితో నిండిపోయే సన్నిధి. 21. మహోపకార సన్నిధి. 22. రుచిగల సన్నిధి. 23. సుఖించే సన్నిధి.

24. నీతిగలిగిన సన్నిధి. 25. సుబోధలిచ్చె సన్నిధి. 26. సువిశేష సన్నిధి. 27. సూర్యోదయ సన్నిధి. 28. సువర్త మాన సన్నిధియైయుండవలెను. ఇట్టిది నా సన్నిధి నా స్వజనుల సన్నిధి. మీరును అట్టి సన్నిధి సభ్యులైయుండుడి.

**సన్నిధి ప్రయోజనములు:–** ప్రియబిడ్డలారా! సన్నిధి మీకు ఐశ్వర్య దాయకము 2. పరలోకసంపద 3. దొంగిలింపబడని సంపద. 4. శాశ్వతమైన సంపద 5. వేరు పారి ఫలించి విస్తరించు సంపద 6. బహుగా సంతోషించు సంపద 7. సన్నిధి వలన కొత్త వరములను సంపాదించుదురు. 8. సన్నిధి వలన యిదివరకు పొందిన వరములను వాడుకోలేక అడుగున పడిపోయిన వరములను వాడుకొనెదరు. 9. సన్నిధివలన క్రమము, మర్యాద, చురుకుదనము, శుద్ధి, విశ్వాసము, ధైర్యము పవిత్రత నేర్చుకొనెదరు. 10. సన్నిధి వలన అనుదినము కూడుకొనుట నేర్చుకొనెదరు. 11. సన్నిధి మర్మములను నేర్పును. మరియు ఐక్యత, ప్రేమ, నీతి, భక్తి నలవర్చును. 12. దేవునియందు గౌరవము కలిగియుండుట. 13. ప్రతి దానికిని దైవ చిత్తమును తెలిసికొనుట. 14. సన్నిధి వలన వ్యాధులు, అవస్థలు కొట్టివేయబడును. 15. సన్నిధి ఆత్మశుద్ధి, శరీరశుద్ధి, వస్త్రశుద్ధి, వాక్కుశుద్ధి, గృహశుద్ధి, మొదలైన శుద్ధులను నేర్పును. 16. సన్నిధివలన దేవునితో చనువు ఏర్పడును. 17. సన్నిధివలన అన్ని విషయములలో శ్రద్ధగలిగియుందురు. 18. సన్నిధివలన మీకు సంపాదన కలుగును. 19. సన్నిధివలన పరలోకము యొక్కయు, పరిశుద్ధులయొక్కయు, దేవదూతల యొక్కయు, ఋషులయొక్కయు, భూలోక పరిశుద్ధుల యొక్కయు సహవాసము దొరుకును. 20. సన్నిధివలన కార్యసిద్ధి కలుగును. 21. సన్నిధివలన అపోస్తులుల కళల భక్తుల తత్వములను

పొందెదరు. 22. సన్నిధివలన త్యాగబుద్ధి కలుగును. 23. సన్నిధి వలన దేవునితో సహవాసము లభించును. 24. సన్నిధి వలన పరలోకము భూలోకము ఏకమగుచున్నది. 25. సన్నిధి సంతోషము కలిగించును. 26. సన్నిధి పాపములను పరిహారము చేయును. 27. సన్నిధి సాతానుయొక్క కట్లను త్రెంపివేయును. 28. సన్నిధి సాతాను క్రియలను లయపరచును. 29. సన్నిధి సాతానును ఓడించును. 30. సన్నిధి సాతానును నలుగగొట్టి ఏడ్పించును 31. సన్నిధి సాతానును జయించుటకు శక్తినిచ్చును. 32. సన్నిధి సాతానును పూర్తిగా త్రొక్కించును.

**సన్నిధి:-** సన్నిధి అనగా నానిధిలో, నారాశిలో, నా సహవాసములో, నా ఏర్పాటులో ఉన్నస్థలము. మీరు నా సన్నిధిలో పరిశుద్ధుల లక్షణములు గలిగియుందురు అని ప్రభువు పలుకుచున్నారు. ఇదే మీకు కలుగు ధన్యత. మంచిగాలి, నీరు, ఆహారములను దినదినము సేవించువారు ఆరోగ్యవంతులుగా నుందురు. అట్లే సన్నిధి చేయువారు ఆరోగ్యములను పొందుదురు. కాబట్టి క్రైస్తవ జీవితములో అంతకంటే అంతస్థు లేనేలేదు. నా పాదసన్నిధిలో యుండుటవలన మీ ఆత్మీయ శ్వాసకోశములు విశాలపరచబడుచున్నవి. క్షయరోగి శ్వాసకోశమునకు గాలి, ఇంజక్షను ఎట్లు పనిచేయునో అట్లే నా సన్నిధి ఆత్మీయ శ్వాసకోశమును బలపర్చును. సన్నిధి గాలివలన అస్వస్థతలన్నియు అంతరించును. మీరు ఆరోగ్యవంతులుగా అంతకంతకు అభివృద్ధి పొందెదరు. మహిమనుండి అధిక మహిమకు సాగిపోవుదురుగాక. "నేను దాగుచోటు నీవే, శ్రమలోనుండి నీవు నన్ను రక్షించెదవు" కీర్తన. 32:7. ఈ పత్రికను చదువువారికి, వినువారికి సన్నిధి భాగ్యము కలుగునుగాక. ఆమేన్.

# సన్నిధి పండుగ పాట

**పల్లవి :** సన్నిధి పండుగకు – స్తోత్ర ఆహ్వానంబులు
అన్ని కార్యములకు – ఆత్మ తండ్రి చిత్తము
హల్లెలూయ – హల్లెలూయ ఆనంద సన్నిధి
ఎల్లవారికి కలిగియున్న మహా ఆనందము॥

1. మూడు వత్సరములు – సన్నిధిలో నిల్లెను
అలుముకొన్న ఆపదల్ – ఆత్మతండ్రి ఆపెను
హల్లెలూయ – హల్లెలూయ ॥సన్నిధి॥

2. నిప్పువంటి సన్నిధి – తుప్పులురాల్పు సన్నిధి
తప్పులున్న దిద్దుచు – మెప్పునిచ్చు సన్నిధి
హల్లెలూయ – హల్లెలూయ ॥సన్నిధి॥

3. గురువులైన దేవదాసు – దారిచూపె సన్నిధి
ఘోరశ్రమలైనను – భారమనిపించదు
హల్లెలూయ – హల్లెలూయ ॥సన్నిధి॥

4. పరలోక భక్తులు – నరలోక భక్తులు
అరమరలేకను – ఆనందించె సన్నిధి
హల్లెలూయ – హల్లెలూయ ॥సన్నిధి॥



Bible Mission HQ Guntur

# సన్నిధి వన్నె

గ్రంథకర్త

**యం. దేవదాసు అయ్యగారు**

గుంటూరు–2025 వెల: రూ. 20:00

Bible Mission HQ Guntur

| | | | |
|---|---|---|---|
| మొదటి | ముద్రణ | 2009 | ప్రతులు 3000 |
| రెండవ | ముద్రణ | 2017 | ప్రతులు 3000 |
| మూడువ | ముద్రణ | 2022 | ప్రతులు 3000 |
| నాలుగవ | ముద్రణ | 2025 | ప్రతులు 3000 |

**ఇది దేవుడు, యం. దేవదాసు అయ్యగారికి బైలుపరచిన**

# బైబిలు మిషను ప్రచురణ

బైబిలుమిషను ప్రెస్, పెదకాకాని, గుంటూరు – **522509.**

**ఫోన్: 0863– 2556644; 9949121777.**

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | | | పేజి నెం: |
|---|---|---|---|
| 1. | సన్నిధి కూటస్థులకు అయ్యగారు తన సన్నిధిలో చేసిన ప్రార్థన | - | 1 - 4 |
| 2. | సన్నిధి సహవాస పాఠము | - | 5 - 12 |
| 3. | సన్నిధి నిబంధన | - | 13 - 21 |
| 4. | విద్యలేని విద్య-దైవ ధ్యాన విద్య | - | 22 - 29 |
| 5. | దైవసన్నిధి భాగ్యము | - | 30 - 35 |
| 6. | సన్నిధి పట్టుదల | - | 36 - 41 |
| 7. | త్రిత్వ సన్నిధి | - | 42 - 50 |
| 8. | పరిశుద్ధుల - దైవ సన్నిధి | - | 51 - 55 |
| 9. | దైవసహవాస సంబంధ కళ | - | 56 - 62 |
| | సన్నిధి చార్టు | - | 63 |
| 10. | సన్నిధి వన్నె చక్రము | - | 64 - 71 |
| 11. | కనిపెట్టు వాక్యములు | - | 72 - 75 |
| 12. | సన్నిధి వాక్యములు | - | 76 - 80 |


Bible Mission HQ Guntur